


న్యూస్-9 ®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 39 | వెల : 4 | బుధవారం 22 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

## కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు

**హైదరాబాద్,జనవరి 21 :** కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ



గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యానివ ర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావో స్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరి న్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది.

# మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా ఢిల్లీ ఎన్నికలు




**న్యూఢిల్లీ,జనవరి21:** ఏ రాజకీయ పార్టీ కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రజల ముందు ఉంచలేని పరిస్థితుల్లో ఢిల్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మాజీ ముఖ్య మంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీ వాల్ అధికార పార్టీకి ఎదురులేని నాయ కుడైనప్పటికీ చట్టపరమైన చిక్కుల కార ణంగా వారు ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చెప్పలేకపోతున్నారు. బిజెపి, కాంగ్రెస్ రెండింటికీ దేశ రాజధానిలో తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడానికి ప్రజాదరణ పొందిన లేదా బలమైన నాయకుడే లేరు. స్థానిక నాయకత్వం లేకపోవడంతో, వారు ఓటర్లను ఆకర్షించడానికి బయటి నుండి 'దిగుమతి చేసుకున్న' నాయకులు లేదా తమ హైకమాండ్‌లపై ఆధారపడుతున్నారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి చాలా ముందుగానే తన అభ్యర్థులందరినీ ప్రకటించడం ద్వారా ఆప్ సౌకర్యవంతమైన స్థితిలో ఉండగా, అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ చివరి వరకు తికమకపడుతున్నాయి. అంతర్గత కలహాలు, బలమైన అభ్యర్థులను గుర్తించడంలో అనిశ్చితి వారి ఎంపికలను కష్టతరం చేశాయి. మొదట్లో, బిజెపి మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని సిఎం అభ్యర్థి కాబోతున్నట్లు ప్రచారం జరిగింది.

# వచ్చేనెలలో 5వ తేదీన కుంభమేళాకు ప్రధాని మోదీ



**ఉత్తరప్రదేశ్,జనవరి21:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ మహాకుంభమేళాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నట్లు తెలిసింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 5వ తేదీన ప్రధాని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సైతం మహాకుంభ్‌ను సందర్శించే అవకాశం ఉందని తెలిసింది. ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్రపతి ముర్ము మహా కుంభమేళాకు వెళ్లనున్నట్లు సమాచారం. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఈనెల 27న మహాకుంభమేళాకు హాజరుకానున్నట్లు తెలిసింది. త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించి గంగాపూజ నిర్వహించనున్నారు.

# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు వంచన రాజ్యం

## ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్,జనవరి21:** ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు.



రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మ హత్య లు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు.

# పదేళ్లల్లో ఒక్కరేషన్ కార్డయినా ఇచ్చారా

## ఇలాంటి వారుని ప్రజలు నమ్మొద్దన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,జనవరి21 :** పదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ వా ళ్లు ఇప్పుడు విమర్శలుచేయడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ది జరుగుతుందని మంత్రి అన్నారు.గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారని ఆయన తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో దరఖాస్తులు పెట్టుకోవా లని ప్రజలకు విజ్ఞప్తి చేశారు మంత్రి పొన్నం. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మ వద్దు .. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారాఅని ఆయన ప్రశ్ని ంచారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీ నీ 5-10 లక్షలకు పెంచుకున్నామని ఆయన తెలిపారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

## సుదీర్ఘంగా విచారించిన జస్టిస్ ఘోష్ కమిషన్

**హైదరాబాద్,జనవరి 21 :** కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం రామకృష్ణారావు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఆయన్ను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమాలపై విచారణ సుదీర్ఘంగా కొనసాగింది. సంక్రాంతి సెలవుల తర్వాత తిరిగి మంగళవారం నుంచి కమిషన్ విచారణను ప్రారంభించింది. దాదాపు గంటన్నర పాటు రామకృష్ణారావును కమిషన్ విచారించింది. దాదాపు 24 ప్రశ్నలను రామకృష్ణను కమిషన్ చైర్మన్ పిసి ఘోష్ అడిగారు. రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ఆయనను ముందు ప్రశ్నలు ఉంచారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, లోన్స్, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపు, వడ్డీల చెల్లింపులపై వంటి కీలక ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది.ఇప్పటికే రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలు, ప్రాజెక్టు డిజైన్‌లు, బ్జడెట్ కేటాయింపులపై కమిషన్ ప్రశ్నించింది.



### యువత జీవితాలతో ఆడుకుంటున్న బిజెపి
## ఘాటు విమర్శలు చేసిన రాహుల్



**న్యూఢిల్లీ,జనవరి 21 :**భాజపా పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు నమోదవుతున్నాయని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. పేపర్ లీక్‌లను యువత హక్కులను కాలరాసే ఆయుధంగా కాషాయ పార్టీ మార్చుకుందని ఆరోపించారు. 'భాజపా పాలిత రాష్ట్రాల్లో నిత్యం ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

# కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

## 16కు చేరిన నక్సల్స్ మృతుల సంఖ్య



**ఛత్తీస్‌ఘడ్,జనవరి21 :**ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కులారీ ఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య మంగళవారం ఉదయం కూడా ఎదురు కాల్పులు జరిగాయి. రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 16 మంది మావోలు హతమయ్యారు సోమవారం జరిగిన ఆపరేషన్‌లో.. ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతిచెందగా, ఓ కోబ్రా జవాన్ గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున .. మెయిన్‌పుర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 14 మంది మృతిచెందారు. దీంతో నక్సల్స్ మృతుల సంఖ్య 16కు చేరినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. అతడిపై కోటి రూపాయల నజరానా ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రకీచా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన నక్సల్స్ మృతదేహాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా జనవరి 19వ తేదీన కులరీఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలైందన్నారు. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఫైర్‌ఆర్మ్స్, అమ్యూనిషన్, ఐఈడీలు, సెల్ఫ్ లోడింగ్ రైఫిళ్లు రికవరీ చేసినట్లు చెప్పారు. ఇక ఇప్పటి వరకు ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో 40 మంది నక్స్ మృతిచెందారు.

# ట్రంప్ దూకుడు నిర్ణయాలు

## పలు అంశాలపై కీలక ఆదేశాలు

### దస్త్రాలపై వెనువెంటనే సంతకాలు

**వాషింగ్టన్,జనవరి21 :** రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పారిస్ ఒప్పందం నుంచి బయటకు రావడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగడం, దేశంలో వాక్ స్వాంతంత్యంరపై ఉన్న సెన్సార్ తొలగింపు, కొన్ని రోజులపాటు అధికారులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ఉత్వర్వులు జారీ చేశారు. జో బైడెన్ ప్రభుత్వం జారీ చేసిన దాదాపు 78 నిర్ణయాలను రద్దుచేస్తూ డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ జారీ చేశారు. చైనా నుంచి పనామా కాలువను తిరిగి చేజిక్కుంచుకుంటామని స్పష్టం చేశారు. దాంతో చైనాతో వివాదానికి ముగింపు పలికే ప్రసక్తే లేదనే సంకేతాలు వచ్చాయి. కొన్ని ఉత్వర్వులు జారీ చేసిన అనంతరం ట్రంప్ కొన్ని పెన్నులను గాల్లోకి విసరగా



అక్కడున్న వారు వాటిని అందుకునేందుకు పోటీ పట్టారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లుగా ప్రకటిస్తూ ఉత్వర్వులపై ట్రంప్ సంతకం చేశారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలిరోజే డబ్ల్యూహెచ్‌వోతో సంబంధాలను తెంచుకోవడం ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలతో ఒకటి. మెక్సికో గల్ఫ్‌ను అమెరికా గల్ఫ్‌గా పేరు మార్చే పక్రియ ప్రారంభమైంది. ఇందుకు సంబంధిచిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. చైనా ఉత్పత్తులపై ప్రస్తుతానికి మినహాయింపు ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్.. మెక్సికో, కెనడాలపై ఉక్కుపాదం మోపారు. ఫిబ్రవరి 1 నుంచి మెక్సికో, కెనడా ఉత్పత్తులపై 25 శాతం పన్నులు విధిస్తూ ట్రంప్ ఉత్వర్వులు జారీ చేశారు. సరిహద్దులో అక్రమ వలసల్ని నివారించకపోతే తీవ్ర నిర్ణయాలు తీసుకుంటానని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. గతంలో అమెరికాలో జన్మించే పిల్లలకు దేశ పౌరసత్వం లభించేది. ఈ చట్టాల్లో సవరణ తీసుకొస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. దేశంలోకి తల్లిదండ్రులు అక్రమంగా ప్రవేశిస్తే.. వారికి జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం ఇవ్వకూడదని ప్రకటించారు. ఇప్పటివరకూ దేశంలోకి అక్రమంగా వచ్చిన వారికి పుట్టిన సంతానానికి సైతం పౌరసత్వం లభించేలా ఉన్న అమెరికా చట్టాలలో ట్రంప్ ప్రభుత్వం మార్పులు తీసుకొస్తుంది

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ముగ్గురు ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

**వరంగల్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీచేశారు. బదిలీ అయినవారిలో వరంగల్ కు అలార్ట్ అయిన ఎస్. శ్రీనివాస్ ను నెక్కొండ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ గా, ఇక్కడి ఇన్స్ స్పెక్టర్ చంద్రమోహన్ ఎస్. బి కి అలాగే ఎస్. బి లో వున్న ప్రతాప్ ను మల్టీ జోన్ కు బదిలీ అయ్యారు.

# పది రోజుల అనంతరం తిరిగి పునః ప్రారంభమైన ఆరోగ్యశ్రీ సేవలు





**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పది రోజుల నుండి నిలిపివేయబడిన ఆరోగ్యశ్రీ సేవలను తిరిగి పునః ప్రారంభం చేయనున్నట్లు తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ వెల్లడించింది. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ జరిపిన చర్చలు సఫలం కావడంతో తిరిగి వెంటనే ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించనున్నట్లు తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వద్దిరాజు రాకేష్ ప్రకటన విడుదల చేశారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో జరిపిన చర్చల్లో ఆరోగ్యశ్రీ కి సంబంధించిన బకాయిలు 4 లేదా 5 నెలల్లోగా చెల్లిస్తామని, ఇప్పటినుండి క్రమం తప్పకుండా ఆరోగ్యశ్రీ బిల్లులను చెల్లిస్తా మని హామీ ఇవ్వడంతో తక్షణమే ఆరోగ్యశ్రీ సేవలను పునః ప్రారంభించాలని తెలంగాణ నెట్వర్క్ హాస్పి టల్స్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు హాస్పిటల్స్ కు ఆదేశాలు జారీ చేసింది. అసోసియేషన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు ఆసుపత్రుల్లో మొదలైన ఆరోగ్యశ్రీ సేవలు..

# మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ :** మోసపూరిత వాగ్దాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ప్రజల సోమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. ఇందులో భాగంగానే మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో పాటు పిరమిడ్ లాంటి స్కీంల ద్వారా ప్రజల నుండి డబ్బును దోచేస్తున్నారు. ఈ స్కీంల ప్రధాన లక్ష్యం విలాసవంతమైన వస్తువులు అందజేస్తామని, సొంత ఇంటి కలను నేరవేరుస్తామని, విదేశీ యాత్రలకు పంపిస్తామని మోసపూరితమైన వాగ్దానా లతో ఈ స్కీంలను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లు మొదటగా కొంత రుసుముతో ప్రాధమిక సభ్యత్వా న్ని కల్పించడం జరిగింది. సభ్యత్వం పొందిన వారితో మరికొంత మంది వ్యక్తులను సభ్యత్వం కల్పిచే ఎక్కువ మొత్తం పెట్టిన పెట్టుబడికి రెట్టింపు వస్తుందని, ఎక్కువ మొత్తంలో సభ్యులను సభ్యులుగా చేర్పిస్తే పెద్ద మొత్తంగా డబ్బు వస్తుందని ప్రజలను మభ్యపెడుతూ కోట్లల్లో డబ్బు

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## : కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





**వరంగల్, 21 జనవరి 2025 :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్ తో కలసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించ నున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ.. వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డిఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నుంచి బడ్జెట్ కేటాయింపులపై ఆశ

**అమరావతి,జనవరి21:** కేంద్రం ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో ప్రతిపాదనలకు సింబంధించి ఇప్పటికే నివేదికలు అందచేశారు. కేంద్రం నుంచి వివిధ రంగాలకు రాబట్టాలనుకున్న మొత్తాలకు లెక్కలు వేసి పంపించారు. ఇక రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులకు సంబంధించి కసరత్తుచేస్తున్నారు. వచ్చే నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం అన్ని శాఖలు కసరత్తు ముమ్మరం చేస్తున్నాయి. కీలక శాఖల నురచి ఇరదుకోసం భారీ ప్రతిపాదనలే సిద్ధమవుతున్నట్లు తెలుస్తోరది. అది ఎంతలా అరటే కేటా యిరపులకు వీలు కాని విధంగా ఈ ప్రతిపాదనలు ఉరటున్నట్లు సమాచారం. వాస్తవానికి కావాల్సిన మొత్తం కన్నా అధికంగా నిధులు కోరుతున్నట్లు తెలిసిరది. ప్రధానంగా కొన్ని పెద్ద శాఖలు సిద్ధం చేస్తున్న ప్రతిపాదనలైతే వేల కోట్లలో ఉరటున్నట్లు సమాచారం. ఫిబ్రవరి మూడో వారంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికోసం ఇప్పటికే అన్ని శాఖలకు ఆర్థికశాఖ నిర్ధిష్ట మార్గదర్శకాల తో సర్క్యులర్ జారీ చేసిరది.

# తెలుగు రాష్ట్రాలకు కోల్డ్ అలర్ట్.. జాగ్రత్తగా ఉండాలన్న ఐఎండీ..!!

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాలకు కోల్డ్ అలర్ట్ ఇచ్చారు వాతావరణ శాఖ అధికారులు. నేడు, రేపు ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. శ్రీలంక కింద ఒక అల్పపీడనం ఏర్పడుతుండటంతో తమిళనాడుకు బలమైన గాలులు వీస్తున్నాయి.దీంతో తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, లక్షద్వీప్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఏపీ, తెలంగాణకు మాత్రం వర్ష సూచన లేనప్పటికీ చలి విపరీతంగా పెరుగుతుందని అధికారులు తెలిపారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని..వీలైనంత వరకు రాత్రిళ్లు ఇళ్ల నుంచి బయటకు రావద్దంటూ సూచించారు.

శాటిలైట్ అంచనాల ప్రకారం నేడు తెలుగు రాష్ట్రాల్లోమేఘాలు చాలా తక్కువగా ఉంటాయి. రోజంతా పొడి వాతావరణం ఉంటుంది. కానీ తెలుగు రాష్ట్రాల్లో చలి విపరీతంగా పెరుగుతుంది. ఏపీ కంటే తెలంగాణలో చలి మరింత ఎక్కువగా ఉంటుంది. గాలివేగం బంగాళాఖాతంలో గంటకు 30కిలోమీటర్లుగా ఉంటుంది. ఏపీలో ఇది గంటకు 14కిలోమీటర్లుగా ఉంటుంది. తెలంగాణలో గంటకు 11కిలోమీటర్లు ఉంటుంది. ప్రస్తుతం గాలులన్నీ శ్రీలంకవైపే వీస్తున్నాయి. అక్కడ అల్పపీడనం పెద్దగా ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా పెరుగుతున్నాయి. నేడు తెలంగాణలో పగటివేళ 30 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. ఏపీలో 31 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. రాత్రివేళ తెలంగాణలో 17 డిగ్రీలు, ఏపీలో 19 డిగ్రీల సెల్సియస్ ఉంటుందని ఐఎండీ తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏజెన్సీ, అడవి ప్రాంతాల్లో చలి ఎక్కువగా ఉంటుంది. పగటివేళ కంటే రాత్రివేళ తేమ బాగా పెరుగుతుం దని..రాత్రిళ్లు చలి నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐఎండీ తెలిపింది. పిల్లలు, ముసలివారు, ఆస్తమా బాధితులు ఎక్కువగా జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన




**వర్ధన్నపేట, జనవరి 21 (న్యూస్9)** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో చదివే సమస్త విద్యార్థిని, విద్యార్థులకు నిత్యం ప్రతిరోజు రోడ్లపై జరిగే యాక్సిడెంట్స్ గల కారణాలను వివరించే కరపత్రికలను విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కరపత్రాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులకు , సోదర సోదరీమణులు, బంధువులకు చదివి రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాలైన డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్ తో ప్రయాణించడం , అతివేగంగా వాహనాలు నడపడం, రాంగ్ రూట్లో ప్రయాణించడం, రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం వంటి విషయాలపై అవగాహన కలిగిస్తారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల్లో రోడ్డు భద్రతా విషయాలకు అవగాహన కలిగి రోడ్డు ప్రమాదాలను నివారించగలుగుతామని మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి ఉపదేశించారు. ఇదే అంశం మీద విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు రేపు అనగా 22-01-25 నాడు జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# సీఎం చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆర్థిక భరోసా

## - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





**విశాఖ:** ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారమని, వేలాది మంది తెలుగు వారు కలిసి పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ అని, విశాఖ ఉక్కు పరిశ్రమను పునరుజ్జీవింప జేయడానికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటనలో తెలుపుతూ నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండని, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడ తానని గత సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళేవారని, నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్ళి వస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్తునే ఉందని, నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోద ముద్ర వేసిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తే, విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని సీఎం చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని ఆమె అన్నారు.ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్ధ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ఉమ్మడి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడి సరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందని, నేడు స్టీల్ ప్లాంట్ ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11 ,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.1994లో నష్టాల పేరుతో బీఐఎస్ఆర్ ప్రమాదం ఏర్పడితే.. దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా.. ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించిందని . అందుకు ఎర్రన్నాయుడు నేతృత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. 1998లో నాటి ప్రధాని అటల్ బిహారి వాజిపేయ్ తో మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారని, కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎఫ్ఆర్కు వెళ్ళకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1,333 కోట్ల రుణాన్ని ఈక్వీటీగా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్సల్టెంట్ను కూడా ఏర్పాటు చేశారని, ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని, 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందని ఆమె వివరించారు.

అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది... నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది సీఎం చంద్రబాబే నని, తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## పథకాల కోసం అర్హులు దరఖాస్తు చేసుకునేలాద

# ప్రజలందరికి అవగాహన కల్పించాలి

### అర్హులైన లబ్దిదారులు ఆందోళన చెందవద్దు ప్రతి ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

**21 జనవరి న్యూస్ 9 పెద్దపల్లి :** జిల్లా గోదావరిఖని న్యూస్.బిబిబిబిబిబి.లిరామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ప్రియతమ నాయకులు మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగాకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 4 పథకాల రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా నేడు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 31 వ డివిజన్ పరిధిలో గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ మరొక అడిషనల్ కలెక్టర్ వేణు నగర మేయర్ బంగి అనిల్ కుమార్ గారు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి గారు, స్థానిక రామగుండం ఎమ్మార్వో గారు, పి సిసి సెక్రటరీ కాల్వ లింగస్వామి గారు, గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, ముస్తఫా, గడ్డం శేఖర్, నాయిని ఓదెలు, కళ్యాణి సింహాచలం,ఇండ్ల ఓదెలు, అల్లి శంకర్ తో



పాటు 31 డివిజన్ కు సంబంధించి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారుకాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు..ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోస రైతు భరోస నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు.నేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు

దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు

గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు

పేదలకు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు

# జూనియర్ జాతియస్థాయి పోటిలకు ఆర్ డి ఎఫ్ విద్యార్థులు ఎంపిక




**వర్ధన్నపేట, జనవరి 21 (న్యూస్ 9)** రంగారెడ్డి కొల్లూరులో జరిగిన 44 వ ఎన్‌టిపి సి జూనియర్ విలువిద్య రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఈ విలువిద్య పోటీలో భాగంగా 400 మంది విద్యార్థులు పాల్గొన్నారుఈ విభాగంలో ఆర్డిఎఫ్ అకాడమీ కల్లేడ నుండి 4గురు విద్యార్థులు జాతియస్థాయికి ఎంపిక కావటం జరిగిందిరికర్వ్ విభాగంలో,బాలుర విభాగం బల్లె గంగరాజు 1వ స్థానం లో.బాలికల విభాగం ముంజాల స్ఫూర్తి 3 వ స్థానం సామల నాగేశ్వరి 2 వ స్థానం విజయం సాధించారుఇండియన్ రౌండ్ విభాగంబాలుర విభాగం బాల్లే వినయ్ 4 వ స్థానం లో విజయం సాధించారు. వీరూ 10.02.2025 నుండి 16.02.2025 వరకు కోల్‌కత్తాలో జరగబోయే జాతియస్థాయి లో పాల్గొంటున్నారు అని ఆర్ డి ఎఫ్ వనిత అచుత పాయి కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్. కోచ్ రేణు మండల్,వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు మరియు అధ్యాపక బృందం అబినందనలు తెలుపారు.

## కాకతీయ పాఠశాల లో

# స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీటు ప్రారంభం

## - ఫైర్ ఇన్స్పెక్టర్ శివశంకర వర ప్రసాద్



**మంథని,జనవరి -21( న్యూస్ 9):** జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కాకతీయ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంథని ఫైర్ స్టేషన్ ఫైర్ ఇన్స్పెక్టర్ శివ శంకర వరప్రసాద్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. పిల్లలకు చదువుతోపాటు ఆటలు ఎంతో అవసరమని. ఆటల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని, మెదడు చురుకుగా పనిచేస్తుందని పిల్లలలో నాయకత్వ లక్షణాలు అలవాడతాయని. ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.... ఇటీవల కాలంలో పిల్లలు ఎక్కువగా మొబైల్ గేమ్స్ ఆడుతున్నారని దీనివల్ల ఆలోచన శక్తి తగ్గుతుందని అన్నారు. ఫిజికల్ గేమ్స్ ఆడటం వల్ల పిల్లలు చురుకుగా ఉంటారని, మెదడుకు శరీరానికి మధ్య సమన్వయము ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులకు కోకో, కబడ్డీ పోటీలను ముఖ్యఅతిథి గా వచ్చిన శివశంకర్ వరప్రసాద్ ప్రారంభించారు. శుక్ర, శనివారం లో పోషకులకు ఆటల పోటీలు నిర్వహిస్తామని పాఠశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావనిలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సు తిట్టిందని ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళ ఆత్మహత్య



**మహబూబ్‌నగర్:** వైద్యం కోసం వెళ్లిన ఓ మహిళపై ఓ నర్సు దాష్టీకం ప్రదర్శించింది. ఇష్టమొచ్చినట్లు తిడుతూ చేయి కూడా చేసుకుంది. ఊహించని ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపం చెందిన సదరు మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మంగళవారం ఉదయం ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. దామరగిద్ద మండలం కందేన్‌పల్లికి చెందిన నారమ్మ (32) కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. అయితే రాత్రి సమయంలో విధుల్లో ఉన్న ఓ నర్సు నారమ్మపై దౌర్జన్యం ప్రదర్శించింది. ఆమెను ఇష్టం వచ్చినట్లు తిట్టడమే కాకుండా చేయి కూడా చేసుకుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి అని బాత్‌రూంలోకి వెళ్లింది. కానీ ఎంతసేపటికీ బయటకు రావడంతో బంధువులు తలుపులు బద్దలగొట్టి చూడగా ఉరేసుకుని నారమ్మ కనిపించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నర్సు దుర్భాషలాడుతూ చేయి చేసుకుందనే మనస్తాపంతోనే ఆత్మహత్య చేసుకుందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

## రైతు మహాధర్నాఫ్లెక్సీల తొలగింపు.. బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాల దాడి



**నల్లగొండ :** రాష్ట్రంలో కాంగ్రెస్ గుండాల అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అధికారం అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు తెగబడుతున్నారు. తాజాగా నల్లగొండలో కేటీఆర్ రైతు మహాధర్నా ఫ్లెక్సీల తొలగింపుపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. నేటి రైతు ధర్నాకు పోలీసులు అనుమతించలేదు. అయితే అప్పటికే నల్లగొడ పట్టణంలో ధర్నాకు సంభందించి ఫెక్సీని బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేశారు.కాగా, అర్థరాత్రి వాటిని తొలగిస్తుండగా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించారు. అయినప్పటికి అధికారులు ఫ్లెక్సీని తొలగించారు. కాంగ్రెస్ చెత్త రాజకీయాన్ని ప్రశ్నించేందుకు మున్సిపల్ ఆఫీసుకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేరుకున్నారు. అయినప్పటికి మున్సిపల్ కమిషనర్ స్పందించలేదు. మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తుండటంతో కమిషనర్ ఛాంబర్ లోనే పార్టీ కౌన్సిలర్లు, నేతల్తో కలిసి భూపాల్ రెడ్డి బైఠాయించారు.
కాగా, మున్సిపల్ కమిషనర్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన ఆందోళనలో హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్యాలయంలోకి కాంగ్రెస్ నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి రంగ ప్రవేశం చేశారు. బీఆర్ఎస్ నేతలపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. పూల కుండీలు విసురుతూ దాడికి యత్నించారు.కాంగ్రెస్ నేతల దౌర్జన్యంపై పోలీసులు చూస్తూ ఉండి పోయారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మాజీ ఎమ్మెల్యే కంచర్లతో సహా బీఆర్ఎస్ నేతలను బలవంతంగా అరెస్ట్ చేశారు. పోలీసులతో తీవ్ర తోపులాటలో భూపాల్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. అనంతరం నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే దాడికి పాల్పడిన కాంగ్రెస్ నేతలు మున్సిపాలిటీ కార్యాలయంలోనే ఉండటం గమనార్హం.

## నుమాయిష్‌ను సిటీ బయట నిర్వహించండి.. సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ రిక్వెస్ట్



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రతి ఏటా నిర్వహించే నుమాయిష్‌పై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నగరం మధ్యలో ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం వల్ల.. దీనికి వచ్చే వేలాది మంది ప్రజలతో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతుందని తెలిపారు. గంటల తరబడి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగు తుందని తెలిపారు.గతంలో నుమాయిష్‌లో అగ్నిప్రమాదాలు జరిగిన సంఘటనలను కూడా రాజాసింగ్ గుర్తుచేశారు. ఇరుకు ప్రదేశం కావడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు నష్టం ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అన్నారు. అందుకే నుమాయిష్‌ను నగరం అవతలకు మార్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సిటీ బయట 100-200 ఎకరాల్లో ఈ నుమాయిష్‌ను నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు.నుమాయిష్‌కు వచ్చే వారి నుంచి పార్కింగ్ పేరుతో అడ్డగోలుగా దోచుకుంటున్నారని రాజాసింగ్ అన్నారు. కారు పార్కింగ్‌కు రూ.150 వసూలు చేయడం సబబేనా అని ప్రశ్నించారు.
నుమాయిష్ పార్కింగ్ లాట్ కేటాయింపుల్లోనూ పెద్ద కుంభకోణం ఉందని రాజాసింగ్ ఆరోపించారు.ఈ పార్కింగ్ ఛార్జీల ఖరారుకు టెండర్ పిలిచారా అని ప్రశ్నించారు. ఛార్జీలపై జిల్లా కలెక్టర్ తమను సంప్రదించలేదని స్పష్టం చేశారు. నుమాయిష్ ఎగ్జిబిషన్ కోసం వచ్చే వారి కోసం నిర్వాహకులే ఉచితంగా పార్కింగ్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అయినా ప్రభుత్వ స్థలంలో పార్కింగ్ ఫీజులు వసూలేంటని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలంలో ఫ్రీ పార్కింగ్ కల్పించాలని కోరారు.

## కాళేశ్వరం ఆలయంలో అపచారం.. భక్తులను ఆపేసి మరి గర్భగుడిలో ప్రైవేటు ఆల్బమ్ షూటింగ్!



**కాళేశ్వరం:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తే శ్వర ఆల యంలో అప చారం జరి గింది. సాధా రణంగా ఆలయంలో సెల్ ఫోన్‌తోనే ఫొటోలు, వీడియోలు చిత్రీకరి ంచని వ్వరు. అలాం టిది ప్రముఖ పుణ్యక్షేత్రంలో పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్‌ను షూట్ చేశారు. గుడి తలుపులు మూసేసి మరీ గర్భగుడిలో ప్రైవేటు ఆల్బమ్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం దర్శనానికి వచ్చిన భక్తులను సైతం బయటే నిలిపివేయడం గమనార్హం.ఈ ఘటనపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులను నిలిపివేసి మరి ఆలయ గర్భగుడిలో ఓ ప్రైవేటు ఆల్బమ్ చిత్రీకరిస్తున్నప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు. ఆలయ పవిత్రతను అధికారులు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇదీ కాళేశ్వర ఆలయ ప్రత్యేకతజయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ ఆలయం ఉంది. త్రిలింగాల్లో ఇది ఒక ప్రదేశం (ద్రాక్షారామం, శ్రీశైలం). కాళేశ్వరాలయానికి ముక్తేశ్వరాలయం అని పేరు. ఈ ఆలయంలో ఒకే వేదికపై రెండు శివలింగాలు ప్రతిష్ఠించబడినవి.ఒక శివలింగానికి కాళేశ్వరుడు, రెండో లింగానికి ముక్తేశ్వరుడు అని పేర్లు ఉన్నాయి. ఈ ఆలయానికి పిరమిడ్ ఆకారంలో శిఖరం నిర్మించబడి ఉంది (అది ప్రస్తుతం లేదు). ఈ ఆలయానికి ఉత్తరంగా మరొక చిన్న గుడి ఉండేది. అందులో అన్నపూర్ణ దేవి ప్రతిమ ఉండేది. ఇప్పటికీ ఈ ఆలయంలో గణపతి, మత్స్యావతారం, చతుర్ముఖలింగం, సూర్య, విష్ణు, నంది మొదలైన విగ్రహాలు ఉన్నాయి. తెలంగాణలో ప్రసిద్ధక్షేత్రంగా అభివృద్ధి చెందిన దేవాలయం ఇది. కాబట్టి విద్యానాథుడు దీన్ని త్రిలింగ దేశానికి ఒక సరిహద్దుగా కీర్తించాడు.

# నక్సలిజం కొన ఊపిరితో ఉంది : కేంద్ర మంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ:** చత్తీస్‌ఘడ్‌లోని గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇవాళ 14 మంది నక్సలేట్లు మృతిచెందారు. ఆ మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. నక్సల్స్ రహిత భారత్ దిశగా కీలక అడుగు పడిందన్నారు. మన భద్రతా దళాలకు ఇది గొప్ప విజయమన్నారు. ఒడిశా-చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో.. సీఆర్పీఎఫ్, ఎస్ఓజీ ఒడిషా, చత్తీస్‌ఘడ్ పోలీసులు 14 మంది నక్సల్స్‌ను జాయింట్ ఆపరేషన్ ద్వారా మట్టుబెట్టారని, నకల్స్ రహిత్ భారత్ లక్ష్యంగా భద్రతా దళాలు చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌తో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నట్లు కేంద్ర మంత్రి షా పేర్కొన్నారు.సోమవారం జరిగిన ఆపరేషన్‌లో.. ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతిచెందగా, ఓ కోబ్రా జవాన్ గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున .. మెయిన్‌పుర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మృతిచెందారు. దీంతో నక్సల్స్ మృతుల సంఖ్య 14కు చేరినట్లు ఆయన చెప్పారు.మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు జయరాం అలియస్ చలపతిపై కోటి రూపాయల నజరానా ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రకీచా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన నక్సల్స్ మృతదేహాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా ఎదురుకాల్పులు కొనసా గుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా జనవరి 19వ తేదీన కులరీఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలైందన్నారు. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఫైర్‌ఆర్మ్స్, అమ్యూనిషన్, ఐఈడీలు, సెల్ఫ్ లోడింగ్ రైఫిళ్లు రికవరీ చేసినట్లు చెప్పారు.చత్తీస్‌ఘడ్ సీఎం విష్ణు దేవ్ సాయి భద్రతా దళాలను ప్రశంసించారు. 2026 మార్చి నాటికి చత్తీస్‌ఘడ్ నుంచి నక్సలిజాన్ని తరిమివేయనున్నట్లు చెప్పారు. సైనికుల సాధించిన విజయం అద్భుతమని, వారి సాహసానికి సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ ఏడాది చత్తీస్‌ఘడ్‌లో 40 మంది నక్సల్స్ మృతిచెందారు. బీజాపూర్ జిల్లాలో జనవరి 16వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృ తిచెందిన విషయం తెలిసిందే. గత ఏడాది చత్తీస్‌ఘడ్‌లోని భద్రతా దళాలు వేర్వేరు ఘటనల్లో 219 మంది నక్సల్స్‌ను హతమార్చాయి.

# గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 20 మంది మావోయిస్టులు మృతి



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్ గరియాబంద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ ఇప్పటి వరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఇంకా ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలోని కుల్హాడి ఘాట్‌లోని అటవీ ప్రాంతాన్ని వెయ్యి మందికిపైగా భద్రతా బలగాలు అన్ని వైపులా చుట్టుముట్టాయి. అటవీ ప్రాంతంలో 60 మందికిపైగా మావోయిస్టులు అక్కడ దాక్కుట్లు సమాచారం మేరకు బలగాలు ఆపరేషన్ నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌లో ఓ జవాన్‌ను గాయపడ్డాడు. గాయపడ్డ జవాన్‌ను విమానంలో రాయ్‌పూర్‌కు తరలిస్తున్నారు. ఇప్పటి వరకు 16 మంది నక్సల్స్ మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయ్‌పూర్ జోన్ ఐడి అమ్రేష్ మిశ్రా తెలిపారు.సంఘటనా స్థలంలో ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ తదితర ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందన్నారు. మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుల్హాడి ఘాట్ ప్రాంతంలో ఆదివారం రాత్రి నుంచి భద్రతా దళాలు, నక్సలైట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోందని.. ఇందులో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లుగా సమాచారం అందిందని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. మార్చి 2026 నాటికి దేశం, రాష్ట్రంలో నక్సలైట్స్‌ను అంతం చేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంకల్పం మేరకు భద్రతా బలగాలు ఈ విషయంలో నిరంతరం విజయం సాధిస్తూ లక్ష్యం వైపు వేగంగా కదులుతున్నాయన్నారు. ఈ సందర్భంగా బలగాలకు ప్రశంసించిన ఆయన.. ధైర్య సాహసాలకు వందనం చేస్తున్నానన్నారు.డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌లో తలపై కోటి రివార్డు ఉన్న జైరామ్ అలియాస్ చలపతి ప్రాణాలు కోల్పోయారు. ఆయన కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నట్లు సమాచారం. అలాగే, సీనియర్ మావోయిస్టు సైతం మృతి చెందినట్లు తెలుస్తున్నది. ఇక గరియాబంద్ ఆపరేషన్‌లో గ్రూప్ ఈ30, కోబ్రా 207, సీఆర్పీఎఫ్ 65, 211 బెటాలియన్, ఎస్ఓటీ నువాపాడా సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి మూడు, ఛత్తీస్‌గఢ్ పోలీసు విభాగానికి పాల్గొన్నాయి.

## ఈ అమ్మాయితో ఫోటో దిగాలంటే రూ.100 చెల్లించాలి




**రష్య :** భారతీయ పురుషుల నుంచి రెగ్యులర్ గా వచ్చే సెల్ఫీ రిక్వస్టులతో విసిగిపోయిన.. ఓ రష్యన్ టూరిస్ట్ కం ఇన్ ఫ్లుయెన్సర్ ఓ ఆసక్తికర ఆలోచన చేశారు.మొబైల్ ఫోన్ లలో ఫ్రంట్ కెమెరా ఆప్షన్ వచ్చినప్పటి నుంచీ "సెల్ఫీ" అనేది వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. సెల్ఫీ తీసుకోవడం సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కొందరికి నిత్య కృత్యం. గతంలో సెలబ్రెటీలు ఎవరైనా కనిపిస్తే, నచ్చిన వ్యక్తులు తారసపడితే వారి నుంచి ఓ ఆటోగ్రాఫ్ తీసుకోవడం చేసేవారు. ఇప్పుడు దాని స్థానంలో కొన్నిసార్లు అవతలి వ్యక్తి అనుమతితో, మరికొన్ని సార్లు అనుమతి తీసుకోకుండా కూడా సెల్ఫీలు తీసుకుంటున్నారు.ఈ వ్యవహారంపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తుంటాయి. అభిమానులు సెల్ఫీలు అడిగినప్పుడు సెలబ్రెటీలు ఒక నిమిషం ఆగి ఇస్తే తప్పేంటి అని ఒకరంటే.. వారు వారి వారి వ్యక్తిగత జీవితాల్లో బిజీగా ఉన్నప్పుడు చేతిలో సెల్ ఫోన్ పట్టుకుని వెంటపడటం సెలబ్రెటీలకు చాలా ఇబ్బంది అని ఫ్యాన్స్ గుర్తుపెట్టుకోవాలని అనేవాళ్లూ ఉన్నారు. ఈ సమయంలో తనకు ఎదురైన ఈ సమస్యకు ఆసక్తికర పరిష్కారం కనుగొంది ఓ రష్యన్ అమ్మాయి. అవును... భారతీయ పురుషుల నుంచి రెగ్యులర్ గా వచ్చే సెల్ఫీ రిక్వస్టులతో విసిగిపోయిన.. ఓ రష్యన్ టూరిస్ట్ కం ఇన్ ఫ్లుయెన్సర్ ఓ ఆసక్తికర ఆలోచన చేశారు. ఇందులో భాగంగా.. తనతో సెల్ఫీ అడిగే వారికి ఒక్కో ఫోటోకూ రూ.100 చొప్పున వసూలు చేయనున్నట్లు ఫ్లకార్డు చేతపట్టి బీచ్ లో కనిపించింది. ఈ విషయం నెట్టింట వైరల్ గా మారింది. దీనికి ఆమె ఇచ్చిన క్లారిటీ కూడా బాగుందని అంటున్నారు.ఇన్ స్టాగ్రామ్ యూజర్ ఏంజిలినల్777 షేర్ చేసిన వీడియోలో ఆమె వద్దకు వచ్చే స్థానికులు... "మేడం.. ఒక్క ఫోటో ప్లీజ్?" అని అడిగే విధానాన్ని హాస్యాస్పదంగా అనుకరించరు. ఈ సమస్యకు పరిష్కారంగా "1 సెల్ఫీ - రూ.100" అని చేతితో వ్రాసిన ఫ్లకార్డును చూపిస్తుంది. ఈ సందర్భంగా స్పందిస్తూ.. భారతీయులు వారు కోరిన ఫోటోను వారు పొందుతారు.. నేను నా సమయానికి పరిహారం పొందుతాను అని రాసుకొచ్చింది.

# కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పిన వాళ్ళకే రేషన్ కార్డులు, ఇళ్లు.. ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**నాగర్‌కర్నూల్ :** క్షేత్రస్థాయిలో మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చెప్పిన వారికే సంక్షేమ పథకాలు లబ్ధి అందుతుందన్న విషయాన్ని కొందరు నేతలు స్పష్టం చేస్తున్నారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులను ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ధిని అందిస్తామని చెబుతోంది. పార్టీలకు అతీతంగా అర్హులైతే చాలు అని సీఎం రేవంత్ రెడ్డి దగ్గర నుంచి ముఖ్య నేతల వరకు మాటలు చెబుతున్నారు. కానీ.. క్షేత్రస్థాయిలో మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చెప్పిన వారికే సంక్షేమ పథకాలు లబ్ధి అందుతుందన్న విషయాన్ని కొందరు నేతలు స్పష్టం చేస్తున్నారు.తాజాగా ఇదే విషయాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కార్యకర్తలు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని బహిరంగ సభ వేదికగా ఆయన ప్రకటించారు. ఏదైనా గ్రామంలో తమ కార్యకర్తలు చెప్పినట్టు వినకుండా అధికారులు లబ్ధిదారులు జాబితా బయట పెడితే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో ఎవరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు రాకుండా చేస్తామని బహిరంగంగా ఆయన హెచ్చరించారు. గ్రామ సభల్లో ఇల్లు, రేషన్ కార్డులు వస్తాయని చెబుతారని.. అవి అంతవరకేనని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ నేతలు గట్టిగా ఉండి వచ్చే జాబితాను అనౌన్స్ చేయకుండా చూడాలని స్పష్టం చేశారు. తాను సుఖవంతమైన జీవితాన్ని వదిలిపెట్టి 24 గంటలు ప్రజల సేవలో ఉంటున్నానని పేర్కొన్నారు. కార్యకర్తలకు ఎటువంటి సమస్య ఉన్న తీర్చడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆ గ్రామంలోని కార్యకర్తలు, నాయకులు చెప్పిన వారికే ఇండ్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తామని, లేకపోతే ఒక్కరికి ఇవ్వబోమని స్పష్టం చేశారు. కలెక్టర్‌కి కూడా ఈ తరహా ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఇదే విషయాన్ని వెల్లడించినట్లు పేర్కొన్నారు.మొదట ఎమ్మెల్యే దగ్గరకు లిస్టు పెడుతుందని ఆయన టిక్కు పెట్టిన తర్వాత జాబితా విడుదలవుతుందన్నారు. లిస్టులు విడుదల చేయవద్దని ఇప్పటికే అధికారులకు చెప్పామని వెల్లడించారు. తాను 24 గంటలు మన కార్యకర్తలు, ప్రజల గురించి ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యకర్తలు ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పనిచేయాలని సూచించారు. తన కోసం గడిచిన ఎన్నికల్లో పనిచేశారని, ఇప్పుడు మీకోసం మీరంతా పనిచేయాలని సూచించారు.
దానికి తాను పాటుపడతానని పేర్కొన్నారు. మనకోసం కార్యకర్తలు కష్టపడ్డారని, వారికోసం మనం కూడా కష్టపడాలని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలు అపోహలు పెట్టుకోవద్దన్నారు.
కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు లేవని, మనమంతా హస్తం గుర్తు పార్టీలో ఉన్నామన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# ట్రంప్ ప్రమాణంలో 'నాజీ సెల్యూట్'.. చేసింది అపర కుబేరుడు

**అమెరికా:**అంతా బాగానే ఉన్నా ట్రంప్ ప్రమాణ స్వీకారంలో మస్క్ చేసిన ఓ పని మాత్రం అందరినీ ఆశ్చర్యపరిచింది.అసలే ఆయన వివాదాస్పద నాయకుడు.. ఆయనకు తోడు వివాదాస్పద అపర కుబేరుడు.. అసలు వీరిద్దరి కాంబినేషనే ఆశ్చర్యం అంటే.. ప్రభుత్వంలోనూ భాగస్వామ్యం. ఇదంతా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ గురించి.అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ సోమవారం ప్రమాణం చేసిన సందర్భానికి మస్క్ కూడా హాజరయ్యారు. అయితే, అక్కడ ఆయన అత్యుత్సాహం వివాదానికి దారితీసింది.ట్రంప్ పై గత జూలైలో హత్యాయత్నం అనంతరం.. ఆయన కోలుకుని సాగించిన ప్రచారంలో మస్క్ హడావుడి చేశారు. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) టోపీ ధరించి డ్యాన్స్ చేశారు.ట్రంప్ గెలుపుతో.. మస్క్ కు అమెరికా వ్యవస్థను ప్రక్షాళన (డోజ్) చేసే కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ టీమ్ లో ప్రవాస భారతీయుడు వివేక్



రామస్వామి కూడా ఉన్నారు. దీంతోనే ట్రంప్ సర్కారులో మస్క్ కు ప్రాధాన్యం దక్కుతుందని స్పష్టమైంది.అయితే, అంతా బాగానే ఉన్నా ట్రంప్ ప్రమాణ స్వీకారంలో మస్క్ చేసిన ఓ పని మాత్రం అందరినీ ఆశ్చర్యపరించింది. వాస్తవానికి ట్రంప్ ప్రమాణంలో మస్క్ ప్రత్యేక ఆకర్షణ. ఈ క్రమంలో హాజరైన ప్రముఖులు, నాయ కుల్లోల జోష్ నింపే ప్రయత్నంలో చేసిన ప్రయత్నం అభాసు పాలైంది.ట్రంప్ ప్రమాణం చేసిన వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ వన్ అరేనాలో మస్క్ మాట్లాడుతూ.. బ్యాక్ టు బ్యాక్ నాజీ సెల్యూట్ చేయడం వివాదానికి దారి తీసింది. ఈ వీడియోను తన సొంత సంస్థ 'ఎక్స్' ఖాతాలో మస్క్ పోస్ట్ చేశారు. కానీ, వివాదం రేగడంతో సర్దుకున్నారు. పాత ట్వీట్ ను రీ ట్వీట్ చేయగా.. అందులో నాజీ సెల్యూట్ లేదు.ఏమిటీ నాజీ సెల్యూట్?ట్రంప్ ప్రమాణంలో మస్క్ నాజీ సీగ్ హీల్ సెల్యూట్ చేశారు. ఇది జర్మనీ నియంత హిట్లర్ సైన్యం సెల్యూట్. దీంతోనే మస్క్ పై యూజర్లు మండిపడ్డారు. అమెరికాకు ఎన్నికవని అధ్యక్షుడు అంటూ ట్రోల్ చేశారు. అయితే, నష్టం జరుగుతోందని గమనించి మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ.. "మీడియా మిమ్మల్ని తప్పుదారి పట్టిస్తోంది.. మస్క్ ఎప్పుడూ నాజీ సెల్యూట్ చేయలేదు" అని వివరణ ఇచ్చుకుంది.

# ఈ టీడీపీ ఎన్నారై కన్వీనర్ ఫేక్ చేసిన నేరాలు చూస్తే తగులుతుంది షాక్!



**శ్రీసత్యసాయి జిల్లా:** నకిలీ బ్యాంక్ రిసీప్ట్ లు పంపించి, సాయం అందేసింది అన్నట్లుగా నమ్మబలికేవాడు. అనంతరం.. బ్యాంక్ మేనేజర్ లా ఫోన్ చేసేవాడు.తెలుగుదేశం పార్టీ ఎన్నారై కన్వీనర్ నంటూ పెద్ద ఎత్తున ప్రజలను మోసగించిన ఓ సైబర్ నేరగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఇతడు సాగించిన దందా.. దాన్ని ఎగ్జిక్యూట్ చేసిన విధానం.. ఇబ్బందుల్లో ఉన్న ప్రజల నుంచి చాకచక్యంగా దోచుకున్న సొమ్ము లెక్క ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.అవును... శ్రీసత్యసాయి జిల్లా రాచువారిపల్లెకు చెందిన కోండూరి రాజేష్ (34) అనే వ్యక్తి ఎక్స్ వేదికగా వైద్య చికిత్సల కోసం ఆర్థికసాయం చేస్తామంటూ పోస్టులు పెట్టేవాడు. దీనికోసం హెల్ప్ ఎట్ నారా లోకేష్, హెల్ప్ ఎట్ సీబీఎన్, హెల్ప్ ఎట్ పవన్ కల్యాణ్ వంటి హ్యాష్ ట్యాగ్ లను ఉపయోగించేవాడు. దీంతో... ప్రజలు నమ్మేవారు!ఈ సమయంలో వైద్య చికిత్సల కోసం ఆర్థిక సాయం అవసరమైనవారి వివరాలను తొలుత సేకరించిన రాజేష్.. అమెరికాకు చెందినదిగా కనిపించే ఫోన్ నెంబర్ తో వాట్సప్ లో వారిని సంప్రదించేవాడు. ఈ సందర్భంగా తనను తాను టీడీపీ ఎన్నారై కన్వీనర్ గా పరిచయం చేసుకునేవాడు.. వారి వైద్య చికిత్సల కోసం సాయం చేస్తామని నమ్మబలికేవాడు.ఈ క్రమంలో.. వారికి మరింత నమ్మకం కలిగించే కార్యక్రమాల్లో భాగంగా.. తన వాట్సప్ డీపీగా నారా లోకేష్ ఫోటో పెట్టుకునేవాడు. ఈ సమయంలో... నకిలీ బ్యాంక్ రిసీప్ట్ లు పంపించి, సాయం అందేసింది అన్నట్లుగా నమ్మబలికేవాడు. అనంతరం.. బ్యాంక్ మేనేజర్ లా ఫోన్ చేసేవాడు.

విదేశాల నుంచి వస్తున్న సొమ్ము మీ అకౌంట్ లో జమ అవ్వాలంటే చార్జీలు పంపాలని చెప్పేవాడు.దీంతో... నిజమని నమ్మిన బాధితుల్లు అడిగిన సొమ్మును అతడి బ్యాంక్ అకౌంట్ లో జమ చేసేవారు. ఈ క్రమంలో ప్రస్తుతానికి వెలుగులోకి వచ్చిన తొమ్మిది వ్యవహారాల్లో రూ.54.34 లక్షల మేర ప్రజల నుంచి కొల్లగొట్టాడు.

# కాకినాడ పోర్టులో వాటాలు తిరిగిచ్చేసిన అరబిందో? చక్రం తిప్పిన కేవీ రావు

**కాకినాడ :**కాకినాడ పోర్టులో కేవీ రావుకు చెందిన వాటాలను తిరిగి ఆయనకే అప్పగిస్తూ అరబిందో సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది.కాకినాడ సీపోర్ట్స్ వాటాల బదిలీ కీలక మలుపు తిరిగింది. తనను బెదిరించి పోర్టులో వాటాలు తీసుకున్నారని వైసీపీ నేతలు విజయసాయిరెడ్డి, వైవీ విక్రాంత్ రెడ్డి, అరబిందో శరత్ చంద్రారెడ్డిలపై ఫిర్యాదు చేసిన పోర్ట్స్ యజమాని కేవీ రావు చాకచక్యంగా వ్యవహరించి తన వాటాలను తిరిగి దక్కించుకున్నారు. ఈ వ్యవహారంపై సీఐడీ కేసు నమోదు చేయడం, ఈడీ రంగంలోకి దిగడంతో పోర్టులో వాటాలు దక్కించుకున్న అరబిందో కూడా వెనక్కి తగ్గి కేవీ రావుకు చెందిన వాటాలను తిరిగి ఇచ్చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే కాకినాడ సెజ్ వాటాలను మాత్రం అరబిందో అట్టే పెట్టుకున్నట్లు చెబుతున్నారు.కాకినాడ పోర్టులో కేవీ రావుకు చెందిన వాటాలను తిరిగి ఆయనకే అప్పగిస్తూ అరబిందో సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఓ ప్రముఖుడి మధ్యవర్తిత్వంతో ఇరుపక్షాల మధ్య రాజీ కుదిరినట్లు చెబుతున్నారు. దీంతో మూడు రోజుల క్రితం గుట్టుచప్పుడు కాకుండా వాటాల బదిలీ పూర్తయినట్లు సమాచారం. వాటాల బదిలీపై సీఐడీ, ఈడీ దర్యాప్తు జరుపుతున్న వేళ.. దర్యాప్తు సంస్థలు లోతుగా



విచారణ జరిపితే ఏం జరుగుతుందోనన్న ఆందోళనతో వాటాలను వదులుకోడానికి అరబిందో సిద్ధపడిందని అంటున్నారు.ప్రతిష్ఠాత్మక సంస్థ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకున్న అరబిందో యాజమాన్యం ఈడీ విచారణపై అప్రమత్తంగా వ్యవహరించినట్లు చెబుతున్నారు. మనీలాండరింగ్ వ్యవహారంలో ఈడీ అభియోగాలు నమోదు చేస్తే సంస్థ ప్రతిష్ఠ దెబ్బతింటుందని అరబిందో యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేసిందని అంటున్నారు. దీంతో ఈ పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకునేలా కేవీ రావు పావులు కదిపారని సమాచారం. దీంతో కొందరు ఉన్నతస్థాయి వ్యక్తులు ఇరువర్గాల మధ్య రాజీప్రయత్నాలు మొదలుపెట్టి విజయవంతం చేశారని అంటున్నారు.అప్పట్లో రూ.2,500 కోట్ల విలువైన 2.15 కోట్ల షేర్లను రూ.494 కోట్లకు తీసుకున్నారని సీపోర్ట్స్ యజమాని కేవీ రావు ఆరోపించారు. అదేవిధంగా 8 వేల ఎకరాల కాకినాడ సెజ్ భూములు అరబిందో సొంతం చేసుకుందని ఫిర్యాదు చేశారు. అయితే రాజీలో భాగంగా అరబిందో పేరున ఉన్న 2.15 కోట్ల బదిలీ తిరిగి కేవీ రావుకు బదిలీ చేశారు. ఇందుకు ప్రతిగా కాకినాడ సెజ్ భూములను అరబిందోకు వదిలేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అయితే సెజ్ భూములు మాత్రం వదులుకునేది లేదని కేవీ రావు పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో అరబిందో తనకు ఇచ్చిన రూ.494 కోట్ల రూపాయలను కేవీ రావు తిరిగి ఇచ్చేశారని చెబుతున్నారు. ఇక రూ.1104 కోట్ల విలువైన కాకినాడ సెజ్ భూములు రూ.12 కోట్లకు తీసుకున్నారనే వివాదం ఇంకా పెండింగులో ఉన్నట్లు చెబుతున్నారు. సీపోర్టుకు స్టాక్ ఎక్స్ఛేంజీతో సంబంధం లేకపోవడంతో గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యవహారం సాగిపోయింది. అయితే ఈ డీల్ పై సీఐడీ, ఈడీ ఎలా స్పందిస్తాయో వేచిచూడాలి.

# కొత్త రేషన్ కార్డు లిస్టులో మీ పేరు లేదా.. అయితా ఇలా చేయండి



**హైదరాబాద్, జనవరి 21:** తెలంగాణలో చాలా సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు వారి ఎదురు చూపులు ఫలించేలా కొత్త రేషన్‌కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందాలంటే ఈ రేషన్ కార్డులు ఎంతో కీలకం. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులకు ఎంపికైన వారి జాబితా విడుదలకానుంది. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలైంది కూడా. అయితే పలు చోట్ల కొత్త రేషన్ కార్డుల జాబితా లీకులు అవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాబితాల్లో తమ పేర్లు లేవని టెన్షన్ పడుతున్నారు.అయితే జాబితాలో పేర్లు లేకపోయినా ఎలాంటి ఆందోళన అవసరం లేదని.. మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని ఇప్పటికే మంత్రులు సూచిస్తున్నారు. ఈ ప్రక్రియ నిరంతం కొనసాగుతుందని తెలిపారు. అలాగే గ్రామాల్లో జరిగే గ్రామ సభలో కొత్త రేషన్ కార్డులకు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. నేటి నుంచి (జనవరి 21) నుంచి జనవరి 24 వరకు కొత్త రేషన్ కార్డుల కోసం గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే అనేక మంది తమ కుటుంబ సభ్యులను రేషన్ కార్డుల్లో జత చేసేందుకు దరఖాస్తున్న చేసుకున్న విషయం తెలిసిందే. మొత్తం 12,07,558 దరఖాస్తుల్లో...18,00,515 మందిని అర్హులుగా గుర్తించి రేషన్ కార్డుల్లో జోడిస్తున్నట్లు అధికారులు తెలిపారు.గ్రామ సభల్లో దరఖాస్తులు...అలాగే నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ కోసం గ్రామ, బస్తీ సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈరోజు నుంచి 24 వరకు గ్రామ సభలను నిర్వహించనున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 11,65,052 మందికి సంబంధించిన 6,68,309 కార్డుల సమాచారాన్ని సిద్ధం చేసినట్లు సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఈరోజు నుంచి జరిగే గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకోవాలని సీఎస్ చెప్పారు. అలాగే మరో 1.36 కోట్ల మందికి సంబంధించిన 41.25 లక్షల కార్డుల సమాచారాన్ని అవసరాన్ని బట్టి వెల్లడిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, అడ్రస్, ఫోన్ నంబర్, కులానికి సంబంధించిన వివరాలు నమోదు చేయాలని సూచించారు.జాబితాలో పేరు లేని వారు...కొత్త రేషన్ కార్డు జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలి. వారు సమర్పించిన వివరాల ఆధారంగా అధికారులు వాటిని పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను అందజేస్తారు. నగరాలు, పట్టణాల్లో కూడా గ్రామ సభలు ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు సామాజిక కులగణలో అనేక మంది తమ రేషన్ కార్డులు లేదని చెప్పడంతో ఎన్యూమరేటర్లు వాటిని నమోదు చేసుకుని పై అధికారులకు పంపించారు. కులగణన సందర్భంగా రేషన్ కార్డుల సమస్యలు బయటపడ్డాయి.

## రియల్ ఎస్టేట్ బ్రోకర్ పై చేయి చేసుకున్న ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్ మల్కాజిగిరి :** రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేయి చేసుకోవడం సంచలనంగా మారింది. జిల్లాలోని పోచారం మున్సిపాలిటీ ఏకశిల నగర్‌లో ఎంపీ పర్యటించారు. ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ పేదల భూములు కబ్జా చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ నేపథ్యంలో పేదల భూములు కబ్జా చేయడంతో ఆగ్రహించిన రాజేందర్ స్థిరాస్తి వ్యాపారిపై దాడి చేశాడు. ఇదే సమయంలో ఎంపీ అనుచరులు, బాధితులు సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడికి పాల్పడ్డారు. కాగా, రద్దయిన ఏకశిల వెంచర్లో రియల్ బ్రోకర్స్ అమాయక ప్రజలకు ప్లాట్లు అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఈటల బ్రోకర్లపై చేయి చేసుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## గణతంత్ర వేడుకల ముందు ఢిల్లీలో ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్..



**ఢిల్లీ:**భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ముందు దేశ రాజధాని ఢిల్లీలో ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌ఈ రిహార్సల్స్ జరుగుతున్నాయి. వాయుసేనకు చెందిన యుద్ధ విమానాలు, హెలిక్యాప్టర్‌లు, విమానాలతో ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది చేస్తున్న విన్యాసాలు అబ్బురప ˇరుస్తున్నాయి. ప్రతి ఏడాది రిపబ్లిక్ డే వేడుకలకు ముందు ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.అదేవిధంగా ప్రతి ఏడాది ఒక విదేశీ అధినేతను భారత రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించడం కూడా ఆనవాయితీగా కొనసాగుతున్నది. కరోనా సమయంలో రెండేళ్లు తప్ప ఈ ఆనవాయితీకి ఎప్పుడూ బ్రేక్ పడలేదు. ఈసారి గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో చీఫ్ గెస్టుగా వస్తున్నారు.
రిపబ్లిక్ డే వేడుకలకు ముందు కర్తవ్యపథ్‌లో నిర్వహిస్తున్న ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్‌కు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

## ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్.. 16కి చేరిన నక్సల్స్ మృతుల సంఖ్య



**ఛత్తీస్‌గఢ్:**ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కులారీ ఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య మంగళవారం ఉదయం కూడా ఎదురుకాల్పులు జరిగాయి. రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 16 మంది మావోలు హతమయ్యారు.సోమవారం జరిగిన ఆపరేషన్‌లో.. ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతిచెందగా, ఓ కోబ్రా జవాన్ గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారు జామున .. మెయిన్‌పుర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 14 మంది మృతిచె ందారు. దీంతో నక్సల్స్ మృతుల సంఖ్య 16కు చేరినట్లు పోలీసులు వెల్లడించారు.మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. అతడిపై కోటి రూపాయల నజరానా ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రకీచా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన నక్సల్స్ మృతదేహాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా జనవరి 19వ తేదీన కులరీ ఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలైందన్నారు. సోమవారం జరిగిన ఎన్‌కౌ ంటర్ ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఫైర్‌ఆర్మ్స్, అమ్యూనిషన్, ఐఈడీలు, సెల్ఫ్ లోడింగ్ రైఫిళ్లు రికవరీ చేసినట్లు చెప్పారు. ఇక ఇప్పటి వరకు ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో 40 మంది నక్స్ మృతి చెందారు. గత ఏడాది భద్రతా దళాలు వేర్వేరు ఘటనల్లో 219 మంది నక్సల్స్‌ను హతమార్చాయి.

## స్కీయింగ్ రిసార్టు హెటల్‌లో అగ్నిప్రమాదం.. 10 మంది మృతి, 32 మందికి గాయాలు

**టర్కీ:** టర్కీలోని స్కీయింగ్ రిసార్టు హెూటల్‌లో అగ్నిప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో 10 మంది మృతిచెందగా, 32 మంది గాయపడ్డారు. బోలో ప్రావిన్సులో ఉన్న గ్రాండ్ కర్తాల్ హెూటల్‌లో ప్రమాదం జరిగింది. 12 అంతస్తులు ఉన్న ఆ హెూటల్‌లో తెల్లవారుజామున 3.30 నిమిషాలకు అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపడుతున్నారు. హెూటల్ మంటల నుంచి తప్పించుకునే క్రమంలో దూకిన ఇద్దరు బాధితులు కూడా మృతిచెందారు.ప్రమాద సమయంలో హెూటల్ కస్టమర్లు కొందరు బెడ్ షీట్లు, బ్లాంకెట్ల సాయంతో రూమ్‌ల నుంచి కిందకు వచ్చే ప్రయత్నంచేశారు. హెూటల్‌కు నిప్పు అంటుకున్న సమయంలో.. 234 మంది గెస్టులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. నిద్రలో ఉన్నప్పుడు నిప్పు అంటుకున్నదని, వెంటనే బయటకు పరుగులు తీశామని ఓ స్కీయింగ్ ఇన్‌స్ట్రక్టర్ తెలిపారు. హెూటల్ గదుల్లో పొగ కమ్ముకుపోవడంతో..



గెస్టులు ఫైర్ ఎస్కేప్‌ను లొకేట్ చేయడం కష్టంగా మారిందన్నారు. హెూటల్‌కు చెందిన రూఫ్‌తో పాటు టాప్ ఫ్లోర్లు కూడా అగ్నిప్రమాదంలో ఆహుతయ్యాయి. గ్రాండ్ కర్తాల్ హెూటల్‌లో మొత్తం 161 రూమ్‌లు ఉన్నాయి. దేశ రాజధాని ఇస్తాంబుల్‌కు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొరొగ్లు పర్వతాల్లో స్కీయింగ్ రిసార్టు ఉన్నది.స్కూళ్లకు సెమిస్టర్ సెలువులు ఇవ్వడంతో.. రిసార్టులన్నీ పూర్తిగా గెస్టులతో నిండిపోయాయి. ప్రమాదం జరిగిన హెూటల్ వద్దకు 30 ఫైర్ ట్రక్కులు, 28 అంబులెన్సులను పంపారు.

## కేటీఆర్ ఫొటో చూస్తేనే.. మంత్రి వెంకటరెడ్డికి వెన్నులో వణుకుపుడుతున్నది : జగదీష్ రెడ్డి



**సూర్యాపేట :** నల్లగొండ జిల్లాలో పోలీస్, కాంగ్రెస్ గుండాల రాజ్యం నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సహా పార్టీ శ్రేణుల అరెస్ట్ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంత్రి వెంకట్ రెడ్డికి కేటీఆర్ ఫోబియా పట్టుకుంది. కేటీఆర్ ఫొటోచూసినా గులాబీ రంగు చూసినా వెంకట్ రెడ్డికి బయమవుతున్నదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ఫ్లెక్సీలను వదిలి కావాలనే మున్సిపాలిటీ అధికారులు బీఆర్ఎస్ ఫ్లెక్సీలు చించేశారు.మంత్రి వెంకట్ రెడ్డి సోయిలో లేకుండా ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు.వెంకట్ రెడ్డి మాటలు విని డ్యూటీ చేస్తే అధికారులు ఇబ్బందులు పడుతారన్నారు. పోలీస్ రాజ్యం అమలు చేస్తే చూస్తూ ఊరుకోం. పాలన ఇలానే కొనసాగితే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మంత్రి స్వయంగా ఫోన్ చేసి మాపై కార్యకర్తలను ఉసిగొల్పుతున్నాడు. మున్సిపాలిటీ లో కాంగ్రెస్ నాయకులకు ఏం పని అని ప్రశ్నించారు. చిల్లర దాడులు మమ్మల్ని ఆపలేవన్నారు.కాంగ్రెస్ పాపాల పుట్ట పలుగుతుంది. కాంగ్రెస్ రహిత తెలంగాణా కోసం నల్లగొండ నుంచే ఉద్యమం మొదలవుతుందన్నారు.

## రాష్ట్రానికి ఒక్క మేలు చేయలేకపోయిన వైసీపీ : మంత్రి కొలుసు పార్థసారథి



**అమరావతి :** వైసీపీ హయాంలో ఆ పార్టీకి 21 మంది ఎంపీలున్నా రాష్ట్రానికి ఒక్క మేలు చేయలేక పోయారని ఏపీ మంత్రి కొలుసు పార్థ సారథి ఆరోపించారు. రాష్ట్ర ప్రయో జనాలను గాలికి వదిలేసి సొంత ప్రయోజనాల కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టారని మంగళవారం మీడియా సమావేశంలో విమర్శించారు.అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే కూటమి ప్రభుత్వం అద్భుత విజయాలు సాధించిందని వెల్లడించారు. ముఖ్యంగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడేందుకు కేంద్రం రూ. 11 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వం సాధించిన విజయాల్లో ఒకటని పేర్కొన్నారు. ఆంధ్రు పోరాటంతో ఏర్పడిన విశాఖ ఉక్కు , దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని అన్నారు.ఉత్తరాంధ్ర ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ, ప్లాంట్ కార్మికుల సుదీర్ఘ పోరాటాలు ఫలించాయని అన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పూర్తికి కేంద్రంలోని ఎన్డీయే అన్ని విధాలా సిద్ధంగా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెట్టిస్తున్నామని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని అడ్డుకున్న సొంత పార్టీ నాయకులు



**సంగారెడ్డి :** బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది కాంగ్రెస్‌లో చేరిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సొంత పార్టీ నేతల నుంచే ప్రతిఘటన ఎదురవుతున్నది. తాజాగా ఐడీఏ బొల్లారంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని సొంత పార్టీ నాయకులు అడ్డుకున్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి మహిపాల్ రెడ్డి వెళ్లారు. అయితే శిలాఫలకాలపై కొంతమంది పేర్లు లేకపోవడంతో ఎమ్మెల్యే కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే కార్యక్రమాన్ని బై కాట్ చేసి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సర్దిచెప్పటంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

## నిరసనలు, నిలదీతల నడుమ గ్రామసభలు..

### జీహెచ్ఎంసీలో ప్రారంభంకాని వార్డు సభలు



**హైదరాబాద్:** నిరసనలు, నిలదీతల మధ్య రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు ప్రారం భమయ్యాయి. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్రం ప్రభుత్వం ఈ నెల 24 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా నాలుగు పథకాల కోసం దరఖాస్తులు స్వీకరిం చడం తోపాటు లబ్ధిదారులను ఎంపిక చేయనుంది. అయితే జీహెచ్ఎంసీలో మాత్రం ఈ కార్యక్రమం ప్రారంభం కాకపోవడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభల సందడి నెలకొన్నా.. హైదరాబాద్ వార్డుల్లో మాత్రం కానరావడంలేదు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల్లో లబ్ధిదారులను గుర్తించేదుకు జీహెచ్ఎంసీ పరిధిలో అధికారులు సర్వే చేపట్టారు. అయితే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై సర్వే ఇంకా ముగియక పోవడంతోనే వార్డు సభలు ప్రారంభం కాకపోవడానికి కారణంగా తెలుస్తున్నది. దీంతో గ్రేటర్‌లో జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జారీపై సందిగ్ధత నెలకొన్నది. కాగా, ఈ నెలాఖరు నాటికి సర్వే పూర్తి చేసి ఫిబ్రవరి 1 నుంచి వార్డు సభలు నిర్వహించాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

## ఉగ్రవాదుల కాల్పుల్లో చిత్తూరు వాసి మృతి.. చంద్రబాబు దిగ్భ్రాంతి



**అమరావతి :** జమ్మూకశ్మీర్‌లోని సోపోర్ ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన ఆర్మీ జవాను పంగల కార్తీక్ అమరుడయ్యారు. ఆదివారం రాత్రి సోపోర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జలూర గుజ్జర్ పటి ప్రాంతంలో భద్రతా దళాలు తనిఖీలు నిర్వహి స్తుండగా ఉగ్రవాదుల స్థావరాన్ని గుర్తిం చారు. ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో కార్తీక్ తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయారు. అత్యంత ధైర్యసాహసాలతో పోరాడి ప్రాణత్యాగం చేసిన కార్తీక్ కు భద్రతా దళాలు నివాళులు అర్పించాయి.చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం రాగిమానుపెంట గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ కార్తీక్ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతిని , ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. జవాన్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన వెల్లడించారు. డిగ్రీ మధ్యలో ఆపేసి 2017లో సైన్యంలో చేరిన కార్తీక్ ప్రస్తుతం కశ్మీర్ లో పనిచేస్తు కాల్పుల్లో మరణించడం పట్ల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## సమావేశంలో డీఆర్వో ఆన్‌లైన్ రమ్మీ గేమ్ వైరల్.. విచారణకు కలెక్టర్ ఆదేశం



**అమరావతి :** అతను జిల్లాకు బాధ్యత గల అధికారి. ఒకవైపు కీలక సమావేశం జరుగుతుండగా అవి ఏమీ పట్టనట్లు ఆన్‌లైన్‌లో రమ్మీ గేమ్ ఆడుతూ వీడియోకు చిక్కారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఉన్నతాధికారులు విచారణకు ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణపై ఏకసభ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు జిల్లాల కలెక్టర్లతో పాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు.అయితే సమావేశం జరుగుతుండగానే జిల్లా రెవెన్యూ అధికారి మలోలాఆన్‌లైన్‌లో రమ్మీ గేమ్ ఆడుతూ వీడియో కెమెరా కంటికి చిక్కారు.

## తైవాన్‌ను వణికించిన భూకంపం.. 27 మందికి గాయాలు



**తైవాన్:** తైవాన్‌ను భారీ భూకంపం వణికించింది. మంగళవారం తెల్లవారుజామున 12: 17 గంటల సమయంలో ఒక్కసారిగా భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 6.4గా నమోదైంది. చియూయ్ కౌంటీ హాల్ ఆగ్నేయంగా 38 కిలోమీటర్ల దూరంలో భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రీకృతమై ఉందని తైవాన్ సెంట్రల్ వెదర్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది.

# ప్రభుత్వ నిధులతోనే ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతులు, స్పందించిన కమిషనర్

**హైదరాబాద్ :**దీనిపై స్పందించిన కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ప్రభుత్వ నిధులతోనే మరమ్మతులు చేస్తామని ప్రకటించారు.
హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతులు చేసేందుకు ముందుకొచ్చింది. ఈ నెల 19న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘాట్ నిర్వహణ సరిగా లేదని ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తన సొంత డబ్బుతో ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతులు చేయాలని, అవసరమైన అనుమతులు తీసుకోవాలని మంత్రి తన సిబ్బందిని ఆదేశించారు. దీనిపై స్పందించినకమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ప్రభుత్వ నిధులతోనే మరమ్మతులు చేస్తామని ప్రకటించారు.ఈ నెల 19న ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ కు మంత్రి లోకేశ్ వెళ్లారు. ఎన్టీఆర్ కు నివాళులర్పించిన అనంతరం



ఘాట్ పరిసరాలను పరిశీలించిన మంత్రి లోకేశ్ ఘాట్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గార్డెన్ లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని మంత్రి గమనించి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూస్తున్న హెచ్ఎండీఏపై అసహనం వ్యక్తం చేశారు.
ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ బాధ్యతలు తమకు అప్పగించాలని ఎన్టీఆర్ ట్రస్టు ఎన్నిసార్లు అడుగుతున్నా, హెచ్ఎండీఏ మాత్రం ఇప్పటివరకు ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. ఈ పరిస్థితుల్లో ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతులు సొంతంగా చేయాలని లోకేశ్ నిర్ణయించడంతో అవసరమైన అనుమతుల కోసం ఎన్టీఆర్ ట్రస్టు దరఖాస్తు చేసింది. అయితే ఘాట్ నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే చూస్తుందని చెప్పిన హెచ్ఎండీఏ కమిషనర్ వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

## ఆగం కావొద్దు ఆ సమాచారం తప్పు తేల్చేసిన ఆర్ బీఐ

**న్యూఢిల్లీ:**అలాంటి తీరుకు నిలువెత్తు రూపంగా ఒక తప్పుడు సమాచారం పెద్ద ఎత్తున సర్క్యులేట్ అవుతోంది.ఇప్పుడు నడుస్తున్నదంతా సోషల్ మీడియా.. వాట్సాప్ వర్సిటీ రోజులు. అబద్ధాన్ని నిజంగా ప్రచారం చేయటం.. నిజం సైతం తన గురించి తాను సందేహానికి గురయ్యేలా చేయటం ఇటీవల రోజుల్లో మామూలైంది. తప్పుడు వార్తల్ని పక్కా నిజాలుగా ప్రచారం చేసేలా చేస్తున్నారు. ఇందుకు.. అందివచ్చిన సాంకేతికతను విచ్చల విడిగా వాడేస్తున్నారు. అలాంటి తీరుకు నిలువెత్తు రూపంగా ఒక తప్పుడు సమాచారం పెద్ద ఎత్తున సర్క్యులేట్ అవుతోంది. సింపుల్ గా ఈ తప్పుడు సమాచారాన్ని సింగిల్ లైన్ లో చెబితే.. 'బ్లాక్ ఇంక్ తో రాసే చెక్కులు చెల్లవు. అదీ.. ఈ కొత్త సంవత్సరం నుంచి'.ఈ సమాచారాన్ని పేరున్న మీడియాసంస్థ వార్తగా ప్రచురించినట్లుగా కలరింగ్ ఇచ్చి.. సర్క్యులేట్ చేస్తున్నారు. అది కూడా రిజర్వు బ్యాంక్ ఇండియా నిర్ణయించినట్లుగా పేర్కొన్నారు. పెద్ద ఎత్తున వైరల్ అవుతున్న ఈ సమాచారంపై తాజాగా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ విభాగం దీనిపై సోషల్ మీడియాలో ఒక పోస్టు చేసింది.'కొత్త ఏడాదిలో కొత్త నిబంధన. నలుపు సిరాతో రాసే చెక్కులు చెల్లుబాటు కావు. ఆర్ బీఐ కొత్త నిబంధన తీసుకొచ్చింది' అంటూ వైరల్ అవుతున్న పోస్టులో ఏ మాత్రం నిజం లేదని తేల్చేసింది. సామాన్యులను కన్ఫ్యూజన్ కు గురి చేస్తున్న ఈ పోస్టు మీద స్పందించిన కేంద్రం.. ఇదేమాత్రం నిజం కాదని తేల్చి చెప్పింది. ఈ తరహా మార్గదర్శకాల్ని ఆర్ బీఐ ఎప్పుడూ జారీ చేయలేదని స్పష్టం చేసింది. ముల్లును ముల్లుతోనే తీయాలన్నట్లుగా ఈ తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టేందుకు సోషల్ మీడియాను ఎంపిక




చేసుకోవటం గమనార్హం.

# బ్రేకింగ్.. చికాగోలో 40 మంది భారతీయ విద్యార్థుల బహిష్కరణ!




**అమెరికా :**అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం సంచలన నిర్ణయాలు తీసుకుంటూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ ను జారీ చేస్తున్న సంగతి తెలిసిందే.అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం సంచలన నిర్ణయాలు తీసుకుంటూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ ను జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటికే.. శతాబ్ద కాలానికిపైగా అమలులో ఉన్న బర్త్ రైట్ సిటిజన్ షిప్ ను రద్దు చేస్తూ ఆర్డర్ జారీ చేశారు. దీనిపై భారతీయ-అమెరికన్స్ సమాజంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు.ఆ షాక్ పై చర్చలు విపరీతంగా జరుగుతున్న ఈ సమయంలో.. చికాగో నుంచి ఓ షాకింగ్ కం బ్రేకింగ్ న్యూస్ తెరపైకి వచ్చింది. అయితే... దీనికీ డొనాల్డ్ ట్రంప్ తాజా నిర్ణయాలకూ సంబంధం లేనప్పటికీ.. ఆయన అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న కొన్ని గంటలకే ఇలాంటి పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. అదే.. భారతీయ విద్యార్థుల బహిష్కరణ!
అవును... అమెరికాలోని భారతీయ విద్యార్థులకు సంబంధించిన ఓ షాకింగ్ న్యూస్ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. సుమారు 40 మంది భారతీయ విద్యార్థులు బహిష్కరించబడ్డారని అంటున్నారు. చికాగోలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ పార్ట్ టైం ఉద్యోగాలకు సంబంధించిన నిబంధనలు ఉల్లంఘించారని.. దీంతో వీరిపై బహిష్కరణ వేటు పడిందని తెలుస్తోంది.
దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఆ విద్యార్థులు ఏయే రాష్ట్రాలకు చెందినవారు.. వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఎవరైనా ఉన్నారా.. మొదలైన విషయాలు తెలియాల్సి ఉంది. ఈ వ్యవహారంపై ఇండియన్ స్టూడెంట్స్ కమ్యునిటీలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.దీంతో... డొనాల్డ్ ట్రంప్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన కొన్ని గంటల్లోనే ఒకటి ఆయన ప్రమేయంతో, మరొకటి ఆయన ప్రమేయం లేకుండా భారతీయ సమాజానికి వరుస దెబ్బలు తగిలినట్లయ్యిందనే చర్చ తెరపైకి వచ్చింది.కాగా... అమెరికాలో రోజువారీ ఖర్చులు పెరిగిపోతుండటంతో చాలా మంది విదేశీ విద్యార్థులు నిబంధనలకు విరుద్ధంగా పార్ట్ టైమ్ జాబ్స్ చేస్తున్నారని.. వీరిలో కొంతమంది పెట్రోల్ బంకుల్లో, హొటల్స్ లో, సూపర్ మార్కెట్స్ లో పని చేస్తుంటే.. మరికొంతమంది అమ్మాయిలు ఆయాలుగా పనిచేస్తున్నారంటూ 'ఓపెన్ డోర్స్ – 2024' సర్వే వెల్లడించిన సంగతి తెలిసిందే.

# మాగంటిని అడ్డుకున్న కాంగ్రెస్ కార్పొరేటర్లు.. ఉద్రిక్తత

**హైదరాబాద్, జనవరి 21:** నగరంలోని జూబ్లీహిల్స్‌లో మరోసారి ప్రోటోకాల్ వార్ నెలకొంది. రెహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పోలీసులకు కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం తోపులాటకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల ఫోటోలతో ఫ్లెక్సీలు లేకుండా ఎమ్మెల్యే మాగంటి తీసివేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్‌లో ప్రోటోకాల్ రగడ చోటు చేసుకుంది. కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి, సిటీ ఇన్‌చార్జ్ మినిస్టర్ ఫోటోలను లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రెహమత్‌నగర్‌లో ఆందోళనకు దిగిన స్థానిక కార్పొరేటర్లను



పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎక్కడా కూడా ప్రోటోకాల్ పాటించడం లేదని, ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని స్థానిక కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు.

ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోపీనాథ్ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్‌లు వచ్చినప్పటికీ సంతకాలు చేయడం లేదని విమర్శించారు.
ట్రంప్ టేబుల్‌పైకి తిరిగి వచ్చేసిన స్పెషల్ బటన్..బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే చెక్‌లపై సంతకాలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు తప్పకుండా ఉండాలన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఫోటోలు లేకుండా ప్రైవేటు కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ ఇంగితజ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్ని డివిజన్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఎమ్మార్వో ఆఫీసులో 500లకు పైగా చెక్‌లు ఉన్నాయని.. వాటిని పంపిణీ చేయకుండా.. కావాలనే కాలయాపన చేస్తూ పేద మండిపడ్డారు.

## గ్రామ సభలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి దరఖాస్తుదారుడికి పథకాల అమలు చేయాలి

**సిపిఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు**



**మణుగూరు :** అమాలి శాఖ సమావేశం ఎం. శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు పథకాలలో జనవరి 26 నుంచి నాలుగు పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తానని. ఈనెల 21 22 23 తేదీలలో గ్రామసభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తానని చెప్పింది.గతంలో ప్రజా పాలన గ్రామ సభలో పెట్టుకున్న దరఖాస్తులు ఇప్పుడు గ్రామ సభలో పెట్టుకుంటున్న దరఖాస్తులు ఇంటింటి సర్వేల పేరుతో ప్రజలని పక్కదారి పట్టిస్తున్నారని అర్హుల లిస్టు ఎంపిక చేయడంలో కూడా పూర్తివైపులని చెందుతున్నారని ఇప్పటికైనా ఈ దరఖాస్తులను ఇకచితంగా పరిశీలించి హరులకు ఎటువంటి షరతులు లేకుండా రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకి 12000. ఇవ్వాలని వాం౯న్నారు మున్సిపాలిటీలో పరిధి ఉన్నటువంటి పేదలకు ఉపాధి హామీ పథకం అమలు లేదని వారికి మహిళలకు 12,000 ఆసరా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని గ్రామ సభల పేరు తో కాలయాపన లేకుండా పథకాలు అమలు చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో సిపి ఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు . మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల లెనిన్ బాబు, పార్టీ మండల కమిటీ సభ్యులు అల్లే సుధాకర్. శాఖ కార్యదర్శి ఆర్ శీను, పార్టీ సభ్యులు సాంబయ్య జగదీష్ రమేష్ చిన్న. ఎం నాగేశ్వరరావు. అంజి కిషన్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామసభలు పకడ్బందీగా నిర్వహన

**24వ తేదీ వరకు గ్రామ సభలు**
**లబ్ధిదారులు గ్రామపంచాయతీలో దరఖాస్తులు అందజేయవచ్చు**
**లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ**
**తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు**



**పినపాక :**సంక్షేమ పథకాల అమలుకు గ్రామ,వార్డు సభలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని పినపాక తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం అధికారులతో కలిసి 8 గ్రామపంచాయతీలలో గ్రామ, వార్డు సభల నిర్వహణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు(రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో 24వ తేదీ వరకు గ్రామ సభలు ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాజరయ్యే ప్రజల కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించామన్నారు. సభ ప్రారంభానికి ముందు ప్రభుత్వం జారీ చేసిన సందేశాన్ని చదివి వినిపించారు. హెల్ప్ డెస్క్ లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి కొత్త దరఖాస్తులు, సర్వే పరిశీలన అభ్యంతరాలను స్వీకరించామని తెలిపారు. పథకాలకు సంబంధించిన జాబితాలు సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రదర్శించామన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ చోట్ల ఏడీఏ తాతారావు, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సూపరింటెంట్ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బాలకృష్ణ, రమేష్, ఏపీవో వీరభద్రస్వామి, రెవిన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది, అగ్రికల్చర్ ఆఫీసర్లు, వెలుగు సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతగా ఉండాలి

**-పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలి**
**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న**



**పినపాక :**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న సూచించారు . మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ఆయన మాట్లాడారు.దేశవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రభుత్వాలు వేలాది కోట్లు ఖర్చు చేస్తున్నాయని,1952 నుంచే దేశంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నా.. అట్టడుగు వర్గాల స్థితిగతుల్లో మార్పు మాత్రం రావడంలేదన్నారు. అమలులో లోపాలు, జవాబుదారీతనం లేకపోవడం, గ్రౌండ్ లెవల్ పరిస్థితుల కారణంగా అర్హులైన వారికి నేటికీ దక్కాల్సిన ఫలాలు పూర్తి స్థాయిలో అందడం లేదన్నారు. ఇన్నేండ్లలో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరితే దేశంలో ఇంకా ఆకలి కేకలు, పేదరికం, నిరుద్యోగం, వలసలు ఎందుకున్నట్లు అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రత్యేక వ్యవస్థ ఉంటే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు.ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, నట్టి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం
## కాంగ్రెస్ నేత ముదిరెడ్డి లక్ష్మారెడ్డి



**-మరిపెడ :**సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా పాలన పేదల అభ్యున్నతి లక్ష్యం గా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముదిరెడ్డి లక్ష్మారెడ్డి అన్నారు. నియోజవర్గ కేంద్రమైన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డులో జరిగిన ప్రజా పాలన దరఖాస్తు ల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పదేళ్లుగా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేని దయనీయమైన పాలన అందించిందని తెలిపారు. దీంతో సంక్షేమ పథకాలకు ప్రజలు దురం అయ్యారని తెలిపారు. గ్రామీణ మారుమూల ప్రాంతాల్లోని పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఇంటి స్థలాలు అందజేయనుంది అని తెలిపారు. కార్యక్రమంలో వెర్మారెడ్డి వెంకట రెడ్డి, యదలపురం వేంకటేశ్వర చారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు చింత ప్రవీణ్

**అభినందించి అండగా ఉంటానని హామీ ఇచ్చిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, పట్వారి శశిధర్**





**శేరిలింగంపల్లి :-** అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ గణేష్ నగర్ నివాసి చింత ప్రవీణ్ ఎంపికయ్యారు.ఢిల్లీ లో జరగబోయే కిక్ బాక్సింగ్ 57కిలోల విభాగంలో అంతర్జాతీయ పోటీలకి ఎంపిక ఐన విషయం తెలుసుకున్న ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ప్రవీణ్ తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ.వి.జగదీశ్వర్ గౌడ్ మర్యాధపుర్వకంగ కలిసారు.జగదీశ్వర్ గౌడ్ ప్రవీణ్ కి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రవీణ్ కి ఈ టోర్నమెంట్లో కావాల్సిని ఏ సహాయం ఐనా సరే తాను చేస్తాను అని హామీ ఇచ్చారు,ప్రభుత్వం ద్వారా కూడా తనకు కావాల్సిన సహాయం కూడా చేస్తాం అని హామీ ఇచ్చారు, అధే విధంగా పట్వారి శశిధర్ కూడ తనకు అండగా సహాయంగా ఉంటాను అని తెలియజేశారు.కార్యక్రమంలో జి.రవి,బొర్ర నాగేశ్వర్ రావు,మజర్, నాగన్న, మల్లయ్య, ప్రవీణ్,శివ చారి, టీం పట్వారి తదితరులు పాల్గొన్నారు

## జమాతే ఇస్లామి హింద్ ఆర్థిక సహాయం



**/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం మండలంలోని రామవరం 2 ఇంక్లైన్ ఏరియాకు చెందిన బాలిక సారియా ప్రమాదవశాత్తు వేడి నీటిలో పడి తీవ్రంగా గాయపడింది. ఆ చిన్నారికి వైద్యం ఖర్చుల కోసం రుద్రంపూర్ జమాతే ఇస్లామి సభ్యులు మంగళవారం 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లా దుతూ కష్టాల్లో ఉన్న సాటి మనిషికి సహాయం చేయడమే నిజమైన దైవభక్తి అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా జమాతే ఇస్లామి హింద్ విద్యా, వైద్యం కోసం సహాయం అందజేస్తుందని తెలిపారు. ని రుపేద కుటుంబానికి దాతలు ఎవరైనా వైద్యం కోసం సహాయం చేయాలని అనుకుంటే సంస్థ సభ్యులను సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సేవా విభాగం కార్య దర్శి రహీం, సభ్యులు అబ్దుల్ నజీర్, హఫీజ్, రబ్బానీ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ ప్రాంతంలో బడ వ్యాపారులు హవా

**బడ వ్యాపారుల ఆక్రమణలకు అడ్డేది**
**కబ్జాలకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి**
**బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**



**మందమర్రి:-**పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో బడ వ్యాపారులు హవా కొనసాగుతుందని, బడా వ్యాపారుల అక్రమాలకు అడ్డే లేదని బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నచిన్న దుకాణాలు పెట్టుకుని వ్యాపారం చేద్దామనుకునే వారికి అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. మున్సిపల్ అధికారులు కాలువలు, ఖాళీ స్థలాలు మార్కెట్ ప్రాంతంలో కబ్జా అవుతున్నప్పటికీ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, బడ వ్యాపారస్తుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తు, చిన్న చిన్న వ్యాపారులపై తమ ప్రతాపాన్ని చూపుతున్నారని తెలిపారు. మందమర్రి టౌన్ ప్లానింగ్ అధికారులు మార్కెట్ వెనకాల గల పేదల ఇళ్లను తొలగించి, ఎస్ కొండయ్య సూపర్ మార్కెట్ నుండి అజయ్ క్లాత్ స్టోర్ వరకు కాలువలు కబ్జాకు గురైన మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. బడ వ్యాపారులకు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చుట్టాల అని ప్రశ్నించారు. కబ్జాకు గురైన కాలువలు, ఆక్రమణకు గురికావడానికి సిద్ధంగా ఉన్న ఖాళీ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ, మున్సిపల్ అధికారులదే అని అన్నారు. కబ్జాలకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

## అతివేగం ప్రమాదకరం
## రోడ్డు భద్రత మనందరి బాధ్యత



**మహావీర్ కళాశాల విద్యార్థులతో కలసి**
**జాతీయ రోడ్డు సేఫ్టీ అవగాహన ర్యాలీ నిర్వహించిన**
**రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్**

**రాజేంద్రనగర్:** అతివేగంగా వాహనాలను నడుపు తమ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ విద్యార్థులకు సూచించారు. మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని మహావీర్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి ఆరాంఘర్ చౌరస్తా వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్ల కార్డులను చేత పట్టి ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ..రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని వాహనాలను నడిపే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తమ గమ్యస్తానాలకు చేరుకోవాలన్నారు.అతివేగం ప్రమాదకరమన్నారు.జాతీయ రోడ్డు సేఫ్టీ సందర్భంగా మహావీర్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గణేష్, ఎస్సై రాజేందర్, ఎఎస్సై రవీందర్ రెడ్డి,ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18వ డివిజన్ రోడ్ల ప్రారంభోత్సవం
## ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ :** మంగళవారం, 18వ డివిజన్ కావ్య ఎవెన్యూ కాలనీ, నందనవనం కాలనీలో రోడ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియయోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు 18వ డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరందర్ రెడ్డి హాజరయ్యారు. తదనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతు 18వ డివిజన్ అభివృద్ధి ఎల్లవేళలా అండగా ఉంటామని డివిజన్ అభ్యున్నతికి ఎల్లపుడు కాంగ్రెస్ ప్రభుత్వం తొడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ కార్పొటర్లు, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆగం పాండు, నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజేందర్, సత్తి రెడ్డి, సీతారాం రెడ్డి, శంకర్, చౌదరీ, బల్ రెడ్డి, నాగరాజు యాదవ్, రాము, జితయ్య అలాగే కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్లు మెంబర్లు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేసిన లబ్దిదారులు**





**కుత్బుల్లాపూర్: ని**యోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చేరిన మహంకాళి కృష్ణ కు 57,500/-, తడకల మంజుల కు 60,000/-, కళ్లెం రవీందర్ గౌడ్ కు 30,000/-, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారు పంపిణీ చేశారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా చాలా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, నగేష్, మధుసూదన్ , వెంకటేశ్వర్ రెడ్డి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ యూనియన్ అధ్యక్షునిగా జిలుకర దామోదర్



**:-తొర్రూరు :**తొర్రూరు మోటార్ ఓనర్లు, డ్రైవర్ల యూనియన్ అధ్యక్ష పదవికి మంగళవారం డివిజన్ కేంద్రంలో ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్ష పదవికి జిలుకర దామోదర్ ఎన్నికయ్యారు.మొత్తం 227 ఓట్లకు గాను 140 ఓట్లు దామోదర్ కు పోలయ్యాయి. ప్రత్యర్థి పై 47 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించాడు.దామోదర్ విజయంతో యూనియన్ సభ్యులు టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు.నూతన యూనియన్ అధ్యక్షుడిని యూనియన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు జిలుకర దామోదర్ మాట్లాడుతూ...స్థానికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో మోటారు వాహనాల డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. మోటార్ వాహనదారులకుసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పావలా వడ్డీకే రు ణాలు ఇవ్వాలని, డ్రైవర్లకు ఇంటిస్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మోటారు ఓనర్లు, డ్రైవర్ల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, నియామకానికి సహకరించిన ఓనర్లు, డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా నిలవాలి



**తొర్రూరు :**ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం మాదిగలు నిర్వహించే పోరాటానికి ప్రతీ ఒక్కరు మద్దతు ప్రకటించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ మద్దతుగా మంగళవారం డివిజన్ కేంద్రంలో విశ్రాంతిభవనంలో తెలంగాణ ఎరుకల సంఘం మహిళా విభాగం సమావేశం జిల్లా అధ్యక్షురాలు మాదగాని అనూష అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ నిర్వహించే పోరాటానికి అడ్డుపడే స్వార్థపరుల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా చేస్తున్న వర్గీకరణ పోరాటానికి తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాటి కుమార్ నాయకత్వంలో పనిచేస్తున్న ఎరుకల మహిళా విభాగం మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు-వేల గొంతులు కార్యక్రమానికి భారీగా తరలిరావాలని కోరారు. ప్రజాస్వామిక పోరాటాలకు ఎరుకల సంఘం మద్దతు ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు. ఎరుకల సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాలు కలిసి రావాలని కోరారు. ఎరుకల మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు నడిగడ్డ నాగమణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నడిగడ్డ బుచ్చమ్మ, నాయకురాలు యాకమ్మ, ప్రియ, గీత తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగులతో కలసి వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి - వినయ రాణి దంపతులు.

**మల్లికాంబ మనోవికాస కేంద్రానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**: హనుమకొండ :**హనుమకొండ, బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి – వినయ రాణి దంపతులు మానసిక దివ్యాంగులతో కలసి వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ. మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులు నా కుటుంబ సభ్యులని వారి మధ్య ఈరోజు వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అండగా నిలిచారు. కడియం ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రతి పండగ, పుట్టినరోజులు, పెళ్లి రోజు వేడుకలను దివ్యాంగుల మధ్య జరుపుకోవడమే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. పెద్ద మొత్తంలో ఖర్చులు పెట్టి జల్సాలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. సమాజంలో ఇలాంటి ఎంతో మంది దివ్యాంగులు ఉన్నారని, పుట్టినరోజులు పెళ్లిరోజులు గొప్ప పండుగలు జరుపుకునే వారు ఈలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తే నిర్వాహకులకు కాస్త ధైర్యం ఉంటుందని సూచించారు. కడియం ఫౌండేషన్ ద్వారా మా కుటుంబ సభ్యులందరూ మల్లికాంబ మనోవికాస కేంద్రానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక దివ్యంగులకు అందిస్తున్న సేవలు చాలా గొప్పవని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహలను ఎమ్మెల్యే అభినందించారు. చిన్నారులందరు భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. చిన్నారులతో కలసి కేక్ కట్ చేసారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే కడియం దంపతులు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనవిగసకేంద్రం ఫౌండర్ రామలీల, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ రూరల్ విద్యుత్ ఏఈ ఇన్చార్జి వెంకటేష్ కి వినతి పత్రం

**సిపిఎం మండల పార్టీ కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి**



**:-మహబూబాబాద్** :మహబూ బాబాద్ మంగళవారం నాడు జంగిలిగొండ విద్యుత్ సమస్యపై సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రూరల్ ఇన్చార్జి ఏఈ కి వినతిపత్రం ఇచ్చి అనంతరం సిపిఎం మండల పార్టీ కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ జంగిలిగొండ గ్రామంలో పులి ఎల్లమ్మ ఇంటిపై నుండి విద్యుత్ వైర్లు తొలగించి రోడ్డు ప్రక్కన ఉన్న స్తంభాలకు ఏర్పాటు చేయాలని వారు విద్యుత్ అధికారులను కోరారు 12 కెవి వైర్లు రేకుల ఇంటి పై ఉండటం వలన అదే స్థానంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడం కోసం దళిత కుటుంబం ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తుందని వారు అన్నారు ప్రభుత్వ విద్యుత్ అధికారులు ప్రభుత్వ నిధుల తోటి వారి యొక్క ఇంటి పైన ఉన్న వైర్లని పక్కకు మార్చి వారి కుటుంబాన్ని ఆదుకోగలరని మనవి చేస్తూ ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పులి వెంకటేశ్వర్లు ఓర్సు వెంకటేషు మచ్చ వెంకన్న పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి

**బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలు చేయాలని అర్హులని ఎంపిక చేసే విధానములో పారదర్శకంగా చేపట్టాలని బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పథకాల అర్హుల ఎంపీక ప్రక్రియలు అధికారులు నిష్పక్ష పాతంగా పారదర్శికంగా వ్యవహరించాలన్నారు. వ్యక్తి గత స్వలాభపేక్షకు పోకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయలో ప్రజలకు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చుటలో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. లబ్ధిదారులకు పథకాలు సమకూరుస్తామని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఓట్లు పొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల గారడి చేస్తుందని విమర్శించారు. దేశ ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన అనేక పథకాలు చిర స్థాయిగా నిలిచిపోతున్నాయని పేద ప్రజల సంక్షేమ దృష్టిలో ఉంచుకొని పథకాలు అమలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పల్లె స్థాయి నుంచి పట్నం స్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలకు సమకూర్చడంలో బిజెపి పాలన ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ వినోద్ కుమార్ నరసింహారావు శివకుమార్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం

### పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్ షూట్

**కాళేశ్వరం,జనవరి21:**ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం జరిగింది. సాధారణంగా ఆలయంలో సెల్‌ఫోన్‌తోనే ఫొటోలు, వీడియోలు చిత్రీకరించనివ్వరు. అలాంటిది ప్రముఖ పుణ్యక్షేత్రంలో పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్‌ను షూట్ చేశారు. గుడి తలుపులు మూసేసి మరీ గర్భగుడిలో ప్రైవేటు ఆల్బమ్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం దర్శనానికి వచ్చిన భక్తులను సైతం బయటే నిలిపివేయడం గమనార్హం. ఈ ఘటనపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులను నిలిపివేసి మరి ఆలయ గర్భగుడిలో ఓ ప్రైవేటు ఆల్బమ్ చిత్రీకరిస్తున్నప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు. ఆలయ పవిత్రతను అధికారులు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ ఆలయం ఉంది. త్రిలింగాల్లో ఇది ఒక ప్రదేశం (ద్రాక్షారామం, శ్రీశైలం). కాళేశ్వరాలయానికి ముక్తేశ్వరాలయం అని పేరు. ఈ ఆలయంలో ఒకే వేదికపై రెండు శివలింగాలు ప్రతిష్ఠించబడినవి.ఒక శివలింగానికి కాళేశ్వరుడు, రెండో లింగానికి ముక్తేశ్వరుడు అని పేర్లు ఉన్నాయి. ఈ ఆలయానికి పిరమిడ్ ఆకారంలో శిఖరం నిర్మించబడి ఉంది (అది ప్రస్తుతం లేదు). ఈ ఆలయానికి ఉత్తరంగా మరొక చిన్న గుడి ఉండేది. అందులో అన్నపూర్ణ దేవి ప్రతిమ ఉండేది. ఇప్పటికీ ఈ ఆలయంలో గణపతి, మత్స్యావతారం, చతుర్ముఖలింగం, సూర్య, విష్ణు, నంది మొదలైన విగ్రహాలు ఉన్నాయి. తెలంగాణలో ప్రసిద్ధక్షేత్రంగా అభివృద్ధి చెందిన దేవాలయం ఇది.

## చీకటి కార్తీక్ సామాజిక సేవలు అందించాలి

**ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**
**కార్తీక్ కు ఘన సన్మానం అభినందనలు**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**చీకటి కార్తీక్ సమర్థత సేవ తత్పరత గల డైనమిక్ యువ నాయకుడని భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సోదరుడు చీకటి కార్తీక్ సేవా గుణంతో ముందుకు సాగాలని అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. మంగళవారంచుంచుపల్లి మండల పరిధిలో ఉన్న గల పొంగు లేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆచార్య డాక్టర్ మద్దెల నూతనంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికైన చీకటి కార్తీక్ ను పూల బొకేలను అందించి గజమాలను వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల మాట్లాడుతూ నేటి యువత పెడమార్గానపడి సర్వం చెడి నిర్వీర్యమవుతున్నదని అనుబంధాలు అనురాగాలు బాధ్యతలు సామాజిక స్పృహ లేకుండా డ్రగ్స్ కు మందుకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో చైతన్యం కలిగించి వారిని సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత కూడా చీకటి కార్తీక్ కు ఉన్నదని పేర్కొన్నారు. కార్తీక్ తనకు అత్యంత సన్నిహితుడని పేర్కొన్నారు. రాజకీయంలోనూ ఇటు సామాజిక సేవలోనూ నిరంతరం సేవలు అందిస్తున్నారని, అందువలననే ప్రతిష్టాత్మక జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవి చీకటి కార్తీక్ ని వరించిందని తెలిపారు. ప్రతిష్టాత్మక పదవి ద్వారా కార్తీక్ సేవలు పేద వర్గాలకు అవసరత ఉన్న వాళ్లకు బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడాలని చెప్పారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆచార్య డాక్టర్ మద్దెల అభిలషించారు. కార్తీక్ కు ఈ పదవి రావడంలో ఆశీర్వదించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి,
ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యకి, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయికి ఆచార్య డాక్టర్ మద్దెల కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో సన్మాన గ్రహీత చీకటి కార్తీక్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతో పాటు, రైల్వే బోర్డు మెంబర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వై.శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ళమురళి, నాగేందర్ త్రివేది,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతోటి పాల్, ఎస్. కె మసూద్, కనుకుంట్ల శ్రీను, మెగా వాసు, పూనెం శ్రీను, పిల్లి జ్ఞాని ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల బ్యూరో:-**జిల్లాలో జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జరగనున్న వేడుకలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన వారి జాబితా సిద్ధం చేయాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, వ్యవసాయ- ఉద్యానవన, గ్రామీణ నీటి సరఫరా మిషన్ భగీరథ, అటవీ, విద్య, బ్యాంకింగ్, పశు వైద్య శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి సాధించిన ప్రగతి వివరాలతో స్టాళ్ళు ఏర్పాటు చేయాలని, ప్రసంగ ప్రతి, దేశభక్తి గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతరత్రా అన్ని కార్యక్రమాల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పురపాలక సంఘాల అధికారులు వేడుకలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు, అనధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశంసా పంపిణీ, పతాక ఆవిష్కరణ, వేదిక అలంకరణ, పుష్పగుచ్ఛాలు, వేదిక తయారీ, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టమ్, మైక్, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితా

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల బ్యూరో:-**ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి పారదర్శకమైన లబ్దిదారుల జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల శ్రీరాంపూర్ కాలనీ 5వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో నస్పూర్ మున్సిపల్ కమీషనర్ సతీష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన కార్యక్రమంలో సేకరించిన సమాచారం, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కాని రాళ్లు, గుట్టలు, కాలనీలు, ఇండ్ల వెంచర్లు, లే-అవుట్లు, రైల్వే, నాలా భూములు, వివిధ అభివృద్ధి పథకాల కొరకు ప్రభుత్వం సేకరించిన భూములు జాబితా నుండి తొలగించాలని తెలిపారు. వ్యవసాయ యోగ్యం గల భూమికి రైతు భరోసా ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను గుర్తించి, అర్హత మేరకు అర్హులైన లబ్దిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల వెంకన్న మృతదేహానికి నివాళులు అర్పించి,కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**:-నెల్లికుదురు :**మహబూ బాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామం లో అనారోగ్యం తో మృతి చెందిన క్రీ.శే.పిట్టల వెంకన్న పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల మల్లేశం గౌడ్,మరియు మాజీ వైస్ ఎంపీపీ ,జెల్ల వెంకటేష్,యూత్ నాయకులు చెన్నబోయిన శ్రీనివాస్, పిట్టల.ఉప్పలయ్య,పెరుమాండ్ల. కిరణ్ గౌడ్,పెరుమాండ్ల. ప్రదీప్ గౌడ్,పొట్టకార్ల. యాకన్నా,తెప్ప. శ్రీకాంత్,ఉప్పలయ్య,కొమురయ్య



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆసిఫాబాద్ మండల కమిటీ నియామకం





**ఆసిఫాబాద్ జనవరి 21,** :సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆసిఫాబాద్ మండల సమావేశాన్ని నియోజక వర్గ అధ్యక్షులు జాడి రవిదాస్ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజల వజ్రాయుధమని, సహ చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ కార్యల యా ల్లో పారదర్శకత, జవాబుదారితనం సహ చట్టంతోనే సాధ్యమన్నారు. సహ చట్టం కార్యకర్త ప్రతి ఒక్క అంశం పైన అవ గాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ అది , కార యంత్రాంగం సమన్వయంతో సహ చట్టాన్ని బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్క సభ్యులు ప్రభుత్వ యంత్ర తంగానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయా లన్నారు. అనంతరం స.హ రక్షణ చట్టం-2005 ఆసిఫాబాద్ మండల నూతన కమిటీని నియమి ంచారు. నూతన మండల కమిటీ వివరాలుమండల అధ్యక్షులు దుర్గం సుధాకర్, ఉపాధ్యక్షులు మ ల్కాడి శ్రీనాథ్, ప్రధాన కార్యదర్శి కాట్కార్ భీమ్రావు, సహాయ కార్యదర్శి యం.జనార్ధన్, కోశా ధికారి షేక్ జాఫర్ షరీఫ్ లను నియమించారు. అనంతరం వారికి నియామక పత్రాలను అందజేశారు.

## గుడ్లబోరి గ్రామ సభ లో ఆందోళన వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



**కొమరం భీమ్, కౌటాల : జనవరి 21** కొమరాంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా గుడ్లబోరి గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. అనర్హులకు పథకాలు మంజూరు చేశా రని అధికారులతో వాగ్విధానికి దిగారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద ఎత్తున వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పోలీస్ లు జోక్యం చేసుకొని వివరణ ఇవ్వడం జరిగింది.అర్హత ఉన్న వాళ్లకే పథకాలు అందాలని గ్రామస్తులు కోరడం జరిగింది.

## అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి కృషి: రాజ్ కుమార్ రెడ్డి



**రూ.11లక్షలతో ఆలయ శిఖర నిర్మాణానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చర్యలు**

**నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి**

**దామరగిద్ద: జనవరి 21:**అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తున్నామని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలోని పురాతన అభయాంజనేయ స్వామి దేవాలయ పునః నిర్మాణంలో భాగంగా దేవాలయ శిఖర నిర్మాణానికి మంగళవారం రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి దేవాలయ శిఖర నిర్మాణానికి తమ ఫౌండేషన్ తరుపున రూ.11 లక్షలను కేటాయించి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగా మంగళవారం శిఖర నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా ఆలయ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. దేవాలయ శిఖర నిర్మాణానికి హాజరైన డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డిని నిర్వాహకులు, గ్రామస్తులు శాలువలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహ కులు జ్ఞానేశ్వర్, ఆవుటి భస్వరాజ్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, యువకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, వై.సంతోష్, మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, నర్సిం హులు, ఎం.సంతోష్, శివరాజ్, వెంటప్ప, నందు, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## జనవరి 23 న సాలూరు లో డయల్ యువర్ డిఎం కార్యక్రమం



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జనవరి 21,** ఏపీఎస్ఆర్టీసీ వారు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే... మాసోత్సవాలు లో భాగంగా జనవరి 23 ఉదయం 11 నుండి 12వరకు డైలీ యువర్ డిఎం కార్యక్రమంలో రోడ్డు భద్రతపై సమస్యలపై ఫోన్ ద్వారా పరిష్కారం చేయడం జరుగుతుందని,నలహాలు,సూచనలు ఇవ్వదలచిన వారు సాలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ అచ్చి భాస్కర్ రెడ్డినీ 9959225622 నెంబరు చర వాణి కు సంప్రదించగలరు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతి ష్టాపనలో ముఖ్య అతిథి గా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



**సిర్పూర్ టౌన్: జనవరి 21,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రం లోన్వెల్లి గ్రామము లోని కోనేరు కాలనీలో మాల సంఘం ఆధ్వర్యం లో అంబేద్కర్ విగ్రహ ప్రతి ష్టాపన భూమి పూజ కార్య క్రమానికి సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ముఖ్య అతిథులు గా పాల్గొని, బంతిజీ లతో కలిసి అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన స్థలములో భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు, మాజీ ఎంపీటీసీ దుర్గం విక్రం, దుర్గం తిరుపతి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు కోల్డ్ అలర్ట్

## జాగ్రత్తగా ఉండాలన్న ఐఎండీ



**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ : జనవరి 21, :** తెలుగు రాష్ట్రాలకు కోల్డ్ అలర్ట్ ఇచ్చారు వాతావరణ శాఖ అధికారులు. నేడు, రేపు ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. శ్రీలంక కింద ఒక అల్పపీడనం ఏర్పడుతుండటంతో తమిళనాడుకు బలమైన గాలులు వీస్తున్నాయి.దీంతో తమిళ నాడు, పుదుచ్చేరి, కేరళ, లక్షద్వీప్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఏపీ, తెలంగాణకు మాత్రం వర్ష సూచన లేనప్పటికీ చలి విపరీతంగా పెరుగు తుందని అధికారులు తెలిపారు. తగిన జాగ్రత్తలు తీసుకో వాలని..వీలైనంత వరకు రాత్రిళ్లు ఇళ్ల నుంచి బయటకు రావద్దంటూ సూచించారు.శాటిలైట్ అంచనాల ప్రకారం నేడు తెలుగు రాష్ట్రాల్లోమేఘాలు చాలా తక్కువగా ఉంటాయి. రోజంతా పొడి వాతావరణం ఉంటుంది. కానీ తెలుగు రాష్ట్రాల్లో చలి విపరీతంగా పెరుగుతుంది. ఏపీ కంటే తెలంగాణలో చలి మరింత ఎక్కువగా ఉంటుంది. గాలివేగం బంగాళాఖాతంలో గంటకు 30కిలోమీటర్లుగా ఉంటుంది. ఏపీలో ఇది గంటకు 14కిలోమీటర్లుగా ఉంటుంది. తెలంగాణలో గంటకు 11కిలోమీటర్లు ఉంటుంది. ప్రస్తుతం గాలులన్నీ శ్రీలంకవైపే వీస్తున్నాయి. అక్కడ అల్పపీడనం పెద్దగా ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.ఉష్ణోగ్రతలు తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా పెరుగుతున్నాయి. నేడు తెలంగాణలో పగటివేళ 30 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. ఏపీలో 31 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. రాత్రివేళ తెలంగాణలో 17 డిగ్రీలు, ఏపీలో 19 డిగ్రీల సెల్సియస్ ఉంటుందని ఐఎండీ తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏజెన్సీ, అడవి ప్రాంతాల్లో చలి ఎక్కువగా ఉంటుంది. పగటివేళ కంటే రాత్రివేళ తేమ బాగా పెరుగుతుందని..రాత్రిళ్లు చలి నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐఎండీ తెలిపింది. పిల్లలు, ముసలివారు, ఆస్తమా బాధితులు ఎక్కువగా జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

# మనసున్న మారాజు కౌన్సిలర్ సింగారపు ఈశ్వరరావు



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,జనవరి 21,** స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన 25 వార్డు కౌన్సిలర్ సింగారపు ఈశ్వర రావు సాధారణమైన జ్యూట్ కార్మికుడిగా టెక్నికల్ వర్కర్ చేస్తూ బంగారం లాంటి మట్టి లో పుట్టిన బంగారమ్మపేట గ్రామస్తుడిగా అక్కడున్న పేదరికంతో మగుతున్న అమాయకత్వంతో జీవిస్తున్న ప్రజలను చూసి చలించి ఆయన ఒక సేవ చేయాలని రెండు కరోనా టైంలో చిన్న చిన్న ఉపకారాలు చేసుకుంటూ సేవ చేసుకుంటూ వార్డు ప్రజల పట్ల గుర్తింపు పొందారు... ఆయన గెలిచిన నాటి నుండి ఈనాటి వరకు ప్రభుత్వాలనే తాగునీరు సాగునీరు కోసం అనేకమార్లు మొరపెట్టుకున్న సహకారము అందలేదు లాస్ట్ కి తన సొంత ఇల్లుని రిజిస్ట్రేషన్ చేసి కొంత అమౌంట్ ని కావాలని ప్రైవేటు బ్యాంకులకు తన ఇంటి పత్రాలను సమర్పించడం జరిగింది.. 1లక్షా 50 వేలు ఖర్చుతో కొన్ని గొంతుకులైన దాహం తీర్చగలనని ఆలోచనతో తాను త్యాగానికి సిద్ధపడ్డారు అలాగే తన ప్రాంతంలో వైన్ షాపులు నాటు సార వ్యాపారం పూర్తిగా నిర్మూలించడం జరిగినది వైన్ షాప్లకు పర్మిషన్ కూడా ఇవ్వకుండా ఎక్సేంజ్ డిపార్ట్మెంట్ ల వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దినదిన కూలీలు ఎక్కువగా ఉండటం వలన వాళ్ళ అభివృద్ధి చైతన్యవంతం చేయాలని తన నిరంతరము సోషల్ మీడియాలో ఉంటూ సలహా సూచనలు ఇస్తూ తన వార్డు పట్ల ప్రజల పట్ల సొంత కుటుంబీకుల్లాగే వ్యవహరించిన కౌన్సిలర్ సింగారపు ఈశ్వరరావు.. విశాఖపట్నం కి కార్పొరేటర్ గా చూస్తున్నట్లుగా .. ఉంది ... ఇంతెంత ప్రజా సేవకుడిగా ఎదగాలని మంచి పేరు తెచ్చుకోవాలని సాలూరు పార్వతీపురం మన్యం జిల్లాగా..అనే వైజాగ్ లో వినిపించాలని ఆయన కోరిక... అమెరికాలో మన ఇండియన్స్ మెంబర్స్ అవుతున్నారు అలాగే సాలూరు నుండి వైజాగ్ లో కార్పొరేట్ అవుదామని పేరు తేవాలని ఆశిస్తూ సేవకుడిగా మిగలరని కోరిక మన ప్రాంతమే కాదు ఇతర ప్రాంతం కూడా సాలూరు సేవకులు నిజాయితీపరులు తెలియజేయాలి... విశాఖ సిటీలో యాదవుల తర్వాత దళితులు, గిరిజనులు రెండవ స్థానంలో ఉన్నారు అంటున్నారు.

# గందరగోళంగా లబ్ధిదారుల పేర్లు రానోళ్ల నిరుపేదలకు అర్హత వుండి తీవ్ర నిరాశ




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ :జనవరి 21,:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం వాంకిడి మండలంలోని సరండి గ్రామపం చాయతీ లోగం దరగోళంగా లబ్ధిదారుల పేర్లు ఉన్నోళ్లకే మొదటి ప్రాధాన్యత ఇచ్చారని,పేర్లు రాని నిరుపేదల ఆవేదన. గ్రామంలోని ఓ ప్రైవేటీవ్యక్తి చెప్పిందే వేదం అంటూ, గ్రామంలో పేర్లు రాని లబ్ధిదారుల ఆరోపణలు, మేడలు మిద్దలు సలపులు వుంటే సగం పవ్వ లేదా 50- 100 ఇచ్చి ఎడ్ల కొట్టంలా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఫోటోలు ప్రైవేట్ వ్యక్తితో చేశారని, ఆరోపణలు లేకపోలేదు గందరగోళంగా గ్రామసభలో లబ్ధిదారుల పేర్లు తండ్రీ తల్లుల పై ఎనలేని ఆస్తులు వుంటే వాళ్ళవాళ్ళ కొడుకులకె మొదటి లిస్టులో పేర్లు ఎందుకని అడిగితే కొత్తగా పెళ్ళైయింది. వాళ్ళుఉన్నోల్లే కావొచ్చుకానీ తండ్రి తల్లి నుంచి వేరుగా బతుకు తున్నారు. మరి తండ్రి తల్లి ఆస్తులు ఈ పథకాలు వచ్చిన వారు పంచుకోరా. అలాగే నిరుపేదల కొడుకులకు ఎందుకు న్యాయంలేదంటున్న గ్రామంలో నివసిస్తున్న నిరుపేదలు.అదేవిధంగా గ్రామంలో కొంతమంది ఇప్పుడేం లేదంటూ కమిటీ వేశాకా, మాచేతుల్లోనేఅంతా ఉంటుం దనిఇప్పటినుంచే సన్నాహక పంచాయతీ డిలింగ్స్ గ్రామంలో మొదలయ్యాయనిపుకార్లువినిపిస్తున్నాయంటున్నారు. డబ్బులుఇ చ్చిపథకాలు దక్కించుకునేస్థోమతలేని లబ్ధిదారులుఇప్పటికే లబ్ధిదారులపేర్లుసైతం తీసేస్తాంఅంటూ గ్రామంలో పలుకుబడి ఉన్న కొందరు అంటూ ఆరోపణలు లేకపోలేదనిఅంటున్నారు. గ్రామస్తులు,ఏదేమైనా గందరగోళంగాప్రజాపాలన ప్రభుత్వప థకాలు అందని ద్రాక్షగానేనిరుపేదలకు అంటూ, గుండెలు బాదుకుంటూన్న అమాయకులు. అంతే సంగతులుమళ్ళీదరఖాస్తులు చేసుకోండివచ్చినప్పుడు చూద్దంఅంటున్నా అధికారులు నమ్మకంలేదని ఆవేదనకు లోనౌతున్న పేర్లు రాని లబ్ధిదారులు మళ్ళీ నిరసనగా ఏమి చేయలేక మళ్ళీ కార్యదర్శికి దరఖాస్తులు సమర్పించామంటూ తమ గోడును వెళ్లబోసుకున్నారు.

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి**

**16లక్షల నిధులతో సి.సి రోడ్డు**



**విజయనగరం జిల్లా, మెంటాడ : జనవరి 21** :మెంటాడ, గ్రామాల అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్త్రీ శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలో మంగళవారం పెద మేడపల్లి గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో పూర్తి అయిన సి.సి రోడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని మౌలిక వసతులు కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రోడ్లు కాలువలు వంతెనల సమస్యలు లేని గ్రామాలే అభివృద్ధి చెందుతాయని గ్రామ పంచాయితీలలో సర్పంచ్ లకు పూర్తి అధికారం కట్టపెట్టడం చేతన అభివృద్ధికి బాధ్యులను చేసిన వారిమీ అవుతామని కూటమి ప్రభుత్వం తలంచినట్లు తెలిపారు. మండలంలోని పెద మేడపల్లి గ్రామంలో16లక్షలు తో నిర్మించిన సి.సి ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. . అభివృద్ధితో పాటు ఎన్నికలలో ఇచ్చిన హామీలను దసలవారీగా నెరవేరుస్తామన్నారు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేయడం జరిగింది అని మంత్రి తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మొదటి దప పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని రెండవ దప నిధులను గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. విత్తనాలు ఎరువులు ప్రజలకు అందుబాటులోనే ఉండేలాగున రైతు సేవా కేంద్రలలో సిద్ధంగా ఉంచడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, గొర్లె ముసలి నాయుడు, గెద్ద అన్నవరం, మాజీ జడ్పిటిసి రెడ్డి ఇంద్రిరా ఎంపీటీసీలు రెడ్డి ఎర్రన్నాయుడు, సర్పంచులు, కూటమి పార్టీల నాయకులు, ఎంపీడీవో భానుమూర్తి, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ హౌసింగ్ ఏఈ దేవిద్రాజు, పంచాయితీరాజ్ ఏ.ఇ గౌతం మరియు డిఈ, ఉపాధి హామీ ఏ.పి.ఓ చిన్నప్పయ్య వివిధ శాఖల అధికారులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు




**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 21 :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండలములోని బారెగూడ గ్రామానికి చెందిన ఓ అమ్మాయి (16) సంవత్సరాల కి అదే గ్రామానికి చెందిన ఓ అబ్బాయితో బాల్య వివాహం చేయడానికి ఏర్పాట్లు చేయగా, ఈ విషయం తెలుసుకున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం వారు ఆపరేషన్ స్మైల్ 11 లో భాగంగా కాగజ్ నగర్ డివిజన్ టీం సహాయంతో బాల్య వివాహాన్ని అడ్డుకొని , ఇరు కుటుంబాల పెద్దలకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సంధర్భంగా ఆపరేషన్ స్మైల్ టీం ఇన్చార్జి ఎస్సై దుర్గం.రాజయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని ,అమ్మాయిలకు 18 సంవత్సరాలు ,అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని సూచించారు. అనంతరం అమ్మాయిని బెజ్జుర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ కరుణ,సత్య,జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డా॥.ప్రవీణ్ కుమార్,చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ ఝాన్సి రాణి, పోలీసు సిబ్బంది మౌనిక, విజయ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు లో పాల్గొన్న

### జుక్కల్ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఉమ్మడి జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి









**బిచ్కుంద:జనవరి 21,**
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలకేంద్రంలోని మున్నూరుకాపు సంగంలో మంగళవారం రోజున రోడ్డు భద్రత మాసోత్స వాలను ఉమ్మడి జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:-రోడ్డు సేఫ్టీ గురి ంచి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగు తుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. రోడ్డుభద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. అయితే జుక్కల్ నియోజకవర్గం లోని గత ఏడాది 2024 లో మొత్తం సుమారు 30 రోడ్డు ప్రమాదాలు సంభవించగా ఇందులో 10 మందికి పైగా చనిపోయారు. అలాగే సుమారు 15 మంది గాయాల పాలైనట్లు రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు శ్రీనివాస్ రెడ్డి,ఎంవీఐ కవిత,బిచ్కుంద సీఐ జగడం నరేష్, ఎస్సై మోహన్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో గ్రామ సభ నిర్వహించిన మండల అధికారులు





**చెన్నారావుపేట: 21 జనవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సభ మంగళవారం చెన్నారావుపేట మండల తాసిల్దార్ ఫణికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తాసిల్దార్ ఫణికుమార్ మాట్లాడుతూ: గ్రామాలకు ఇప్పటికే కొత్త రేషన్ కార్డ్ అర్హుల జాబితా చేరాయని, పేర్లు రానీ అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని, అలాగే రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు మంగళవారం నుండి ప్రభుత్వం మళ్లీ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలియజేశారు. ఈ గ్రామ సభలో అర్హుల ఎంపికలలో పార్టీ నాయకుల హస్తం ఉందని, గతంలో ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో పూర్తి చేయలేదని, మళ్లీ మళ్లీ దరఖాస్తుల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళలు, కొందరు గ్రామ ప్రజలు అధికారులు ప్రశ్నించారు. నిండు గ్రామ సభలో పార్టీ నాయకులకు అధికారులకు మధ్య వాగ్వాదం నెలకొంది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రషీద్, ఏపీవో అరుణ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ సురేష్, ఏఈఓ తిరుపతి, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, మండల అధికారులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండలంలోని కొయిగూరోని బావి గ్రామ సభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి వి.వెంకటేశ్వర్లు



**గుర్రంపోడ్,జనవరి 21: :** గుర్రంపోడు మండలంలోని మక్కపల్లి, పోచంపల్లి, పాల్వాయి, మైలాపురం,చేపూర్,కోయగూరోబావి, జూనుంతుల, ఆమలూర్, బొల్లారం గ్రామాలలో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభలలో మండల ప్రత్యేకాధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు హజరైమాట్లాడారు. ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలు అందనివారి ఈ గ్రామ సభల ద్వారా మళ్లీ ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తమశీల్దార్ ఎండీ ఫరీదుద్దీన్, ఎంపీడీఓ మంజుల, మండల వ్యవసాయాధికారి కంచర్ల,మాధవరెడ్డి, ఎంపీఓ పద్మ, ఏపీఎం యాదయ్య, ఏఈలు కిరణ్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, చంద్రప్రకాష్ రెడ్డి, పీఆర్ ఏఈ శ్రీనివాస్ రావు, పంచాయితీకార్యదరులు పాల్గొన్నారు.

# ప్రజలు సైబర్ నేరాలు, అర్థిక అక్షరాస్యత పైన అవగాహన కలిగి ఉండాలి

### ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అనంతగిరి మధు



**హన్మకొండ జిల్లా: 21 జనవరి :**హన్మకొండ జిల్లా,దామెర మండల కేంద్రంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అనంతగిరి మధు మరియు దామెర తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దామెర బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ అఖిల, యు.బి.ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి. వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్.ఐ. మధు మాట్లాడుతూ: ముఖ్యంగ ఇప్పుడున్న ప్రస్తుత కాలంలో అందరు అప్రమత్తంగా ఉండాలి. యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారు. మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారు. అంతేకాకుండ డబ్బులు పోయిన అనంతరం బయంతో, అవమానంతో ఎవరికి చెప్పుకోలేక వచ్చిన సమస్యను పరిష్కరించుకోలేక ఆత్మహత్య చేసుకొని తమ నిండు ప్రాణాలను తీసుకుంటున్నారు. సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. అనంతరం దామెర టి.జి.బి. ఫీల్డ్ ఆఫీసర్ అఖిల మరియు ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతు అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మిత్ర కల్పన, శ్యామల, కవిత, చైతన్య, హరిచందర్, లక్ష్మణ్, బాలయ్య, ఎస్.బి.ఐ.లైఫ్ ఇన్సూరెన్స్ అద్వైజర్ గణేష్, సంస్థ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2025

### హెల్మెట్ ధరించండి, ప్రాణాలను కాపాడుకోండి





**భద్రాచలం:జనవరి 21,** :జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ ఆవశ్యకతను ప్రజలకు అందించేందుకు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీ సంగం వెంకట పుల్లయ్య వినూత్న ప్రచారాన్ని ప్రారంభించారు. మంగళవారం నాడు కూనవరం రోడ్డులో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన డ్రైవర్లకు హెల్మెట్ ఆవశ్యకతను వినూత్నంగా వివరించారు. బాధ్యత గల పౌరులుగా, తప్పకుండా హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలనే సందేశాన్ని స్పష్టం చేస్తూ, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేస్తున్న వారికి నమస్కారం చేయడం ద్వారా అవగాహన కల్పించడం చాలా మందిని ఆలోచింపజేసింది. "నన్ను ధరించు - నిన్ను రక్షిస్తా" అనే సందేశంతో, హెల్మెట్ ధరించడమంటే ప్రాణాల పట్ల బాధ్యతగల మనుగడ అని ప్రజలకు వివరించారు. హెల్మెట్ రిక్వెస్ట్ చేస్తోంది: "నన్ను ధరించి నీ ప్రయాణం సాగించు. నీ ప్రాణాలను కాపాడుతా" అంటూ ప్రజల దృష్టిని ఆకర్షించారు. భద్రాచలం ఆర్టీఏ కార్యాలయంనకు వచ్చే దరఖాస్తుదారులు, డ్రైవర్లకు ఉదాహరణలతో అవగాహన కల్పిస్తున్నట్లు శ్రీ వెంకట పుల్లయ్య గారు తెలిపారు. ప్రతిరోజూ జరిగే రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, హెల్మెట్ ధరించడంలో నిర్లక్ష్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు హెల్మెట్ ధరించండి విలువైన ప్రాణాలను కాపాడుకోండి!సంగం వెంకట పుల్లయ్యమోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్భద్రాచలం యూనిట్

## నేవీ ముంబై ఎయిర్‌పోర్ట్ అనుసంధానానికి ముంబై చుట్టూ వాటర్ టాక్సీలు



**ముంబై:**దేశ ఆర్థిక రాజధాని ముంబై సబర్బన్ పరిధిలో సుమారు పదివేల వాటర్ టాక్సీలు అందు బాటులోకి రానున్నాయి. త్వరలో అందు బాటులోకి రానున్న నేవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానిస్తూ ముంబై సబర్బన్ ప్రాంతాల నుంచి ఈ వాటర్ టాక్సీలు నడిపే ప్రతిపాదనను కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీసుకొచ్చారు. ఈ విషయమై పడవల యజమానులతో చర్చించానని తెలిపారు. మంగళవారం ముంబైలో జరిగిన ఐసీఈఆర్పీ2025 ఎగ్జిబిషన్‌లో చెప్పారు.

## హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త డెలివరీ సెంటర్ ప్రారంభం..!





**హైదరాబాద్:**ప్రముఖ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లోని తన గ్లోబల్ డెలివరీ ఫుట్ ప్రింట్ విస్తరిస్తున్నట్లు తెలిపింది. హైటెక్ సిటీలో 5000 మంది ఉద్యోగులు పని చేయగల సామర్థ్యం గల కొత్త సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. హైటెక్, లైఫ్ సైన్సెస్, ఫైనాన్సియల్ సర్వీసెస్‌కతీతంగా ప్రపంచవ్యాప్తంగా పలు పారిశ్రామిక క్లయింట్లకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌పర్మేషన్ సొల్యూషన్స్, క్లౌడ్ సొల్యూషన్స్ అందించడానికి ఈ కొత్త సెంటర్ ఉపకరిస్తుంది. హైటెక్ సిటీలో 3.20లక్షల ఎస్ఎఫ్టీ విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ న్యూ సెంటర్ ప్రారంభించింది. సుస్థిర వ్యాపార పద్ధతులకు కట్టుబడి సేవలందిస్తున్నట్లు తెలిపింది.'అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు, అత్యంత నాణ్యతతో కూడిన ప్రతిభావంతులకు వేదిక హైదరాబాద్. లోకల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌కు అనుగుణంగా గ్లోబల్ క్లయింట్ బేస్‌కు సేవలందు అందుబాటులోకి తెస్తుందీ న్యూ సెంటర్' అని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ కం మేనేజింగ్ డైరెక్టర్ సీ విజయ్ కుమార్ తెలిపారు. 2007 నుంచి హెచ్‌సీఎల్ టెక్నాలజీ హైదరాబాద్‌లో సేవలందిస్తున్నది. కొత్త సెంటర్‌తోపాటు 8,500 మంది కూర్చుని పని చేసే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ), ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), ఉస్మానియా యూనివర్సిటీల నుంచి వచ్చే ప్రతిభావంతులను నియమించుకుంటూ ఐటీ సేవలందిస్తోంది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.

## జమిలీ ఎన్నికలపై ఈ నెల 31న జేపీసీ రెండో సమావేశం..



**న్యూఢిల్లీ :** ఒకే దేశం-ఒకే ఎన్నిక ప్రతిపాదనలకు సంబంధించిన బిల్లులను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ రెండో సమావేశం ఈ నెల 31న జరుగనున్నది. ఈ మేరకు లోక్‌సభ అధికారిక వెబ్‌సైట్‌లో సమావేశం వివరాలు పబ్లిష్ అయ్యాయి. రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ) బిల్లులను గత శీతాకాల సమావేశాల్లో లోక్‌సభ లో ప్రవేశపెట్టారు. బిల్లులను పరిశీలించాలని కమిటీకి సూచించారు. జేపీసీ తొలి సమావేశం ఈ నెల 8న జరిగిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో ప్రతిపాదిత చట్టాల నిబంధనలను కమిటీకి న్యాయ మంత్రిత్వశాఖ ప్రతినిధులు, అధికారులు వివరించారు. సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు చట్టాల సవరణను రాజ్యాంగం, సమాఖ్యవాదం ప్రాథమిక స్ఫూర్తిపై దాడిగా అభివర్ణించారు. కమిటీకి బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వం వహిస్తున్నారు. 39 మంది సభ్యుల కమిటీలో కాంగ్రెస్‌కు చెందిన ప్రియాంక గాంధీ, జనతాదళ్ (యూ)కు చెందిన సంజయ్ ఝా, శివసేనకు చెందిన శ్రీకాంత్ షిండే, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి సంజయ్ సింగ్, కల్యాణ్ బెనర్జీ, సాకేత్ గోఖలే (టీఎంసీ) ఉన్నారు. జమిలీ ఎన్నికలకు సంబంధించిన రెండు ముసాయిదా బిల్లులను పరిశీలించేందుకు రాజకీయ పార్టీలు సుముఖత వ్యక్తం చేయడంతో కమిటీ సభ్యుల సంఖ్యను కేంద్రం 39కి పెంచింది. కమిటీలో మాజీ కేంద్రమంత్రులు అనురాగ్ ఠాకూర్, పర్షోత్తమ్ రూపాలా, మనీష్ తివారీ, ఎంపీలు అనిల్ బలూని, బన్సూరి స్వరాజ్, సంబిత్ పాత్రా ఉన్నారు. కమిటీలో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు.

## హైదరాబాద్ నగరంలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు




**హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు అయింది. సరూర్‌నగర్ డాక్టర్స్ కాలనీలోని అలకానంద ఆస్పత్రిలో ఎలాంటి అనుమతులు లేకుండా కిడ్నీ మార్పిడిలు చేస్తున్నట్లు వైద్యాధికారులు, పోలీ సుల విచారణలో తేలింది. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కిడ్నీ మార్పిడి జరుగు తోందన్న సమాచారంతో ఎల్‌బీ నగర్ ఏసీపీ కృష్ణయ్య, రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వో వెంక టేశ్వర్లు, డిప్యూటీ డీఎంహెచ్‌వో గీతా, సరూర్ నగర్ పీహెచ్‌సీ వైద్యురాలు అర్చన, జీహెచ్‌ఎంసీ అధికారులు, సరూర్ నగర్ పోలీసుల సహకారంతో అలకానంద ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో మొత్తం నలుగురు రోగులను అధికారులు విచారించారు. ఇందులో ఇద్దరు కిడ్నీలను దానం చేయగా, మరో ఇద్దరికి ఆ కిడ్నీలను అమర్చినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. వీరిలో ఇద్దరిది కర్ణాటక కాగా, మరో ఇద్దరిది తమిళనాడు అని అధికారులు తేల్చారు. ఈ నలుగురు రోగులను గాంధీ ఆస్పత్రికి తరలించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అధికారుల నిలదీసిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**టిఆర్ఎస్ హయాంలో సబ్బండవర్ణాల ప్రజలకు సంక్షేమ పథకాలను దరిచేరిస్తే.కాంగ్రెస్ కొందరికే సంక్షేమ పథకాలు అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టి ప్రభుత్వ పలలను దూరం చేస్తున్నారు ప్రభుత్వ భూమి అమ్మకానికి పెట్టి రైతు భరోసా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 21 :ప్రజలకు ఇచ్చిన హామీలు, ఎన్నికల మ్యానిఫెస్టో అమలు చేయాలని ప్రజలు నిలదీస్తుంటే.ఒక్క హామీ అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు.. సంక్షేమ పథకాలు అర్హుల గుర్తింపు అని ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు చేసే కార్యక్రమం ఇది తప్ప ప్రజలకు ఉపయోగం ఏమి లేదు. ఎన్ని సార్లు రేషన్ కార్డుల కోసం వందలు వందలు ఖర్చులు చేసి జిరాక్సు తీసిచ్చే ప్రజా పాలల్లో ఇచ్చిన దరఖాస్తులను ఏం చేశారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో ప్రజలు స్వీయ ధ్రువీకరణతో ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి కానీ అవి ఎక్కడో చెత్త బుట్టల వేసి ఈ విధంగా చేయడం సరికాదు అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కొత్తగూడెం

## మైనింగ్ సూపర్వైజర్ల బదిలీలను నిలిపివేయాలి జెంఈటిల ప్రమోషన్లలో జరిగే అన్యాయాన్ని సరిచేయాలి

**గత గుర్తింపు సంఘం అవగాహన లోపంతోనే ప్రమోషన్లలో అన్యాయం సింగరేణి గుర్తింపు సంఘం నేతలు సీతారామయ్య, రాజ్ కుమార్ సింగరేణి ఉన్నతాధికారులతో చర్చించిన గుర్తింపు సంఘం నేతలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 21:కొత్తగూడెం (సింగరేణి) ఏరియాలో పనిచేస్తున్న మైనింగ్ సూపర్వైజర్ సిబ్బందిని బదిలీలను నిలుపుదల చేసి త్వరలో ప్రారంభం కానున్న వికె-7 ఓపెన్ క్యాస్ట్ లో సర్దుబాటు చేయాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్రకమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి జనరల్ మేనేజర్ (ఐఆర్)ను యూనియన్ ప్రతినిధు బృందం వినతిపత్రం అందించి సమస్యలను అధికారికి వివరించారు. చర్చల అనంతరం నాయకులు మాట్లాడుతూ 2016లో అప్పటి గుర్తింపు సంఘం చేసిన తప్పుడు ఒప్పందంతో జెంఈటిల ప్రమోషన్లలో అన్యాయం జరుగుతోందని, వీరు చేసిన ప్రమోషన్స్ ఒప్పందం కొందరికే ఉపయోగపడిందని, ప్రతి ఒక్కరికి బి గ్రేడ్ అవకాశ్యంగా ప్రమోషన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. గతంలో బదిలీపై వచ్చిన వారిని మరల కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేయడం వలన వారి కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. వెల్ కౌన్సిలింగ్ ద్వారా ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన మైనింగ్ సిబ్బందికి సెటిలింగ్ అలవెన్సు మంజూరు చేయాలని కోరామని తెలిపారు. వినతిపత్రం అందించినవారిలో వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, రమణమూర్తి, రాంగోపాల్, కిష్టాఫర్, సాయి పవన్, దార శివ తదితరులు ఉన్నారు.

# ఏఈ అమరేందర్ కు సన్మానం



కోరుట్ల , జనవరి 21:మెట్పల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సాధారణ సమావేశం నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డులలో విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్న విద్యుత్ శాఖ టౌన్ 1 ఏఈ జక్కుల అమరేందర్ ని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు వివిధ వార్డుల వార్డు కౌన్సిలర్లు శాలువాతో సన్మానించారు

## గోసంగి కుల సంక్షేమ సంఘం నూతనకార్యవర్గ ఎన్నికలు



కోరుట్ల , జనవరి 21: కోరుట్ల పట్టణ గోసంగికుల సంక్షేమ సంఘం లో ఈరోజు ఎన్నికలు నిర్వహి చ డం జరిగింది, అధ్యక్షునిగా నిషాని లక్ష్మీ నారాయణ ఏకగ్రీవం కాగా గౌరవ అధ్య క్షులుగా ,మంత్రి మహేష్, ఉపాధ్యక్షునిగా సోరుపాక రవి, చింత సంపత్, ప్రధాన కార్యదర్శిగా దాసరి చిరంజీవి, కోశా ధికారిగా సోరుపాక మల్లయ్యను ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులు నిషాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, కుల సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా పాటు పడుతానని హామీ ఇచ్చారు.

# గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకండి

**అప్రమత్తతే ఆయుధం సైబర్ నేరాల బారినపడి మోసపోకుండా జిల్లా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 21 :మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై అలర్ట్ గా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు,హెర్బల్,హెల్త్ కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ మంగళవారం రోజున ఒక ప్రకటనను విడుదల చేశారు.తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని మల్టీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు) మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు.గొలుసుకట్టుగా అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారని హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని,అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు.విలాసవంతమైన వస్తువులిస్తామని,ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని,రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి,ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి,వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టి కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు.ఇలాంటి స్కీం లలో తొలుత చేరిన తక్కువ మందికి లాభాలు చూపించి, మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు.ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది.మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు.మనల్ని నమ్మించి,మభ్యపెట్టి, వంచించి మన దగ్గర,మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే మోసగాళ్ల పని అని తెలిపారు కాబట్టి ఇలాంటి నేరాల పట్ల మొబైల్ ఫోన్లను చూసే మనకు %ఖీఎవఎఓశీశీ%,వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈ-మెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఇటువంటి కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని తెలిపారు.తొందరపడి బాధలను,నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు.ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, %ఌఌఌ.ఎఎవతీఎతీఅవ.స్త్రశీఙ.అఅ% ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు.సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేయగలిగితే అంత త్వరగా వారు కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు.

# కొండకల్, వెలమల భూమాపియాపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**టి ఆర్ యస్ ( డి ) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 21 :కొండకల్ రంగారెడ్డి జిల్లా, వెలమల సంగారెడ్డి జిల్లాలో భూములుఅన్యాక్రాంతమైనట్లు అక్కడి ప్రజలు మాకు తెలియజేయడం జరిగినది. విక్రం రెడ్డి అనే వ్యక్తి అపర్ణ కన్స్ట్రక్షన్స్ కలిసి 1000 కోట్ల నుండి 1500 కోట్ల వరకు విలువచేసే భూములను కబ్జా చేశారని తెలియజేస్తున్నారుకొండకల్, వెలమల భూములు నిజంగా కబ్జా చేశారా? లేదా ఎవరైనా కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారా? దీనిపై నిజనిర్ధారణ కమిటీ వేసి రుజువు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదిప్రజలకు మేలు చేస్తున్నామని నెపంతో, అక్కడ గుడి కట్టిస్తున్నామని చెప్తున్నారని, డబ్బులు కూడా చెల్లించామని చెప్తున్నారని అక్కడివారు తెలియజేస్తున్నారు. ఇది వాస్తవమా కాదా అనేది నిగ్గు తేల్చవలసిన బాధ్యత ప్రభుత్వానిది కొండకల్ రంగారెడ్డి జిల్లాకు చెందినది. వెలమల సంగారెడ్డి జిల్లాకు చెందినది. అక్కడి ప్రజలు గాని, చాలామంది వివిధ పార్టీల నాయకులు గాని 1000 కోట్ల నుంచి 1500 కోట్ల వరకు విలువ చేసే భూములు అన్యాక్రాంతమైనట్లుగా తెలియజేస్తున్నారు టి ఆర్ యస్ ( డి ) పార్టీ అధ్యక్షులుగా ఏవి వాస్తవాలు? ఏవి అవాస్తవాలు తెలుసుకోవడానికి మా పార్టీ బృందం రంగారెడ్డి జిల్లాకు చెందిన కొండకల్, సంగారెడ్డి కు చెందిన వెలమల ప్రాంతాలను పర్యటిస్తామని నిజ నిజాలు తెలుసుకోకుండా మా పార్టీ స్పందించదని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంక్వైరీ కమిటీ వేసి నిజనిర్ధారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. వాస్తవాలు తెలియకుండా ఈ విషయంపై మా పార్టీ ఎటువంటి క్లారిటీ తీసుకోలేక పోయింది. అందుకే మా పార్టీ బృందంతో కొండకల్ వెలమల ప్రాంతాలను సందర్శించి అక్కడి వారితో మాట్లాడి, రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఒక నిర్ణయానికి వస్తామని నరాల సత్యనారాయణ తెలియజేశారు

## జువ్వాడి రత్నాకర్ రావు స్మారక క్రికెట్ పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





కోరుట్ల , జనవరి 21: నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో మంగళవారం మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు స్మారక కేపీఎల్ ప్రైమరీ లీగ్ మ్యాచ్ ను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు ప్రారంభించారు. ఈ మ్యాచ్ కు జువ్వాడి నరసింగ రావు స్పాన్సర్ గా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బ్యాటింగ్ చేయగా జువ్వాడి నరసింగరావు బౌలింగ్ చేసిమ్యాచ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి డీఎస్పీ అద్దూరి రాములు రెవెన్యూ డివిజన్ అధికారి జీవా కర్ రెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం స్థానిక మునిసిపల్ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలై లో గౌరవ సత్కారం అందుకున్న మణుగూరు నివాసి సైదా బాబు నాయుడు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 21:మణుగూరు అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నదానం కార్యక్రమంలో భాగంగా దూరప్రాంతాలనుండి శబరిమల వచ్చే అయ్యప్ప స్వాములకొరకు మరియు అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదం ( అన్నదానం ) సేవ 15-11-2024 నుండి19-01-2025 వరకు 60రోజుల పాటు సేవలు అందించిన మన మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏబీ ఏపీ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేస్తు, శ్రీ కె అయ్యప్ప దాస్ ఏబీ ఏపీ నేషనల్ ప్రెసిడెంట్ అన్నదాన క్యాంపు ఆఫీసర్ సిరిసేటి రాజేష్ గౌడ్ మన మణుగూరు అయ్యప్ప స్వాములకు గౌరవ సత్కారం చెయడం జరిగింది.గౌరవ సత్కారం అందుకున్న మన మణుగూరు అయ్యప్ప స్వాములు జక్కుల సైదా బాబు నాయుడు ఏబీఏపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈసీ మెంబర్, మరియు నాగ వీరన్న అదేవిధంగా ఏబీ ఏపీ వారు వీరి సేవను ఎంతో అభినందనీయం అనిచెప్పడం జరిగింది.

## ఇచ్చిన హామీలను అమలు కోసం సి ఐ టి యు ఆధ్వర్యం లో 10 కె.పాదయాత్ర చేసిన ఆశా వర్కర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 21:ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ఈ సంవత్సర కాలం లో మూడు సార్లు హెల్త్ కమీషనర్ ఇచ్చిన హామీలను



అమలు లో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ అన్నారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యం లో పాల్వంచ మున్సిపల్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు వెయి మంది ఆశా కార్మికులు పాదయాత్ర నిర్వహించారు.పాదయాత్ర అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు గంట సేపు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ధర్నా సందర్భంగా జిల్లా అధ్యక్షులు పూనెం రూన్ని అధ్యక్షత జరిగిన సభలో సి ఐ టి యు జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జరిగిన సమ్మె సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆశా వర్కర్ల టెంట్ల వద్దకు ప్రస్తుత ప్రభుత్వం లో ఉన్న ముఖ్యమంత్రి తో సహా మంత్రులంతా వచ్చి వచ్చేది ప్రజా పాలన అని,ఇందిరమ్మ రాజ్యం వస్తుందని,ఆశా వర్కర్లు కోరుకుంటున్నట్లు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 18 వేల రూపాయలు ఫిక్స్ డ్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని,ఈ హామీని ఈ రోజు వరకు అమలు చేయలేదని అన్నారు.ఈ హామీల అమలు కోసం ఈ సంవత్సర కాలం లో మూడు సార్లు వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేయగా ఫిక్స్ డ్ వేతనం ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లామని,మట్టి ఖర్చులను 50 వేల రూపాయలు ఇస్తామని,ప్రమాద భీమా సౌకర్యం కింద 50 లక్షలు రూపాయలు ఇస్తామని హామీలు ఇచ్చారని అన్నారు.వీటి అమలు కోసం ప్రభుత్వం దృష్టి పెట్టడం లో వైఫల్యం చెందారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని ,రాబోయే బడ్జెట్ సమావేశాల్లో 18 వేల రూపాయలు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయం తీసుకోవాలని లేనియెడల అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు రిలే నిరాహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు. సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి ఉన్న కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పై భారం మోపుతున్నదని అన్నారు.వయసు ఎక్కువ అనే పేరుతో ఆశా వర్కర్స్ ని తొలగించడానికి ప్రయత్నించారని ,ఆ ప్రయత్నాన్ని యూనియన్ గా అడ్డుకున్నామని అన్నారు.అదనపు పని అప్పజెప్పిన ప్రతి సందర్భం లో ప్రభుత్వం తో పోరాడి అదనపు పనిని తగ్గించుకోగలిగామని అన్నారు.ధర్నా సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ధికారి మోహన్ రావు కి వినతిపత్రం అందజేశారు.పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకవెళతామని హామీ ఇచ్చారు.ఈ పాదయాత్ర, ధర్నా కార్యక్రమం లో సి ఐ టి యు జిల్లా కోశాధికారి జిలకర పద్మ,ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్,దొడ్డ రవి కుమార్,నబీ,సహాయ కార్యదర్శులు వీరన్న,సత్య,జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్,ఆశా వర్కర్స్ యూనియన్జిల్లాఅధ్యక్షురాలు పూనెం జాన్సి కార్యదర్శి ధనలక్ష్మి ఆశ నాయకులు జయ రుక్మిణి విజయలక్ష్మి సుశీల సుగుణ రమణ చిన్నక్క తారా దేవి పద్మ ఉష తదితరులు పాల్గొన్నారు

# ఇంగ్లాండ్, భారత్ టీ20 జట్టులో ట్విస్ట్.. స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య టీ20 సిరీస్ రేపటి (జనవరి 22, 2025) నుంచి కోల్‌కతాలో ప్రారంభం కానుంది. ఈ పర్యటన ఇంగ్లాండ్ జట్టుకు చాలా కీలకమని చెప్పవచ్చు. ఎందుకంటే 5 మ్యాచ్‌ల సిరీస్ తర్వాత, ఇంగ్లీష్ జట్టు 3 మ్యాచ్‌ల సిరీస్‌ను కూడా ఆడుతుంది. ఇది 2025లో దుబాయ్, పాకిస్తాన్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలో ఉంచుకుని జరుగుతుంది. ఫిబ్రవరి 19 నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కంటే ఇది చాలా కీలకం. అయితే భారత్‌తో టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు ఇంగ్లాండ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ మాట్లాడుతూ ఇది అద్భుతమైన సిరీస్ అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.పెద్ద బాధ్యత..ఈ క్రమంలోనే బట్లర్ (%జీశీం దీబ్‌శ్రీవతీ%) స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్‌గా ఆడతాడని, ఈ పర్యటనలో వికెట్ కీపింగ్ చేయడని కోచ్ మెకల్లమ్ అన్నారు. ఈ సిరీస్‌లో ఫిలిప్ సాల్ట్ వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపడతాడని ధృవీకరించారు. ఇది మాకు నిజంగా సానుకూలమైన విషయమని భావిస్తున్నట్లు వెల్లడించారు.




2024 సెప్టెంబర్‌లో మాథ్యూ మోట్ స్థానంలో పరిమిత ఓవర్ల జట్టుకు ప్రధాన కోచ్‌గా మెకల్లమ్‌కు ఈ సిరీస్ మొదటి నియామకం జరిగింది. అందువల్ల న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ తన కోచింగ్ పదవీకాలాన్ని భారత్‌పై గెలుపు నోట్‌తో ప్రారంభించాలని ఆసక్తిగా ఉన్నాడు.ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా..ఈ టీ20 సిరీస్‌లో జోస్ బట్లర్ ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, హార్డ్ హిట్టింగ్ బ్యాట్స్‌మన్ హ్యారీ బ్రూక్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. తొలి టీ20కి ముందు ఇంగ్లాండ్ ఈ ప్రకటన చేసింది. ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు గురువారం ఇంగ్లాండ్ వైట్ బాల్ జట్టు వైస్ కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్‌ను నియమించినట్లు ప్రకటించింది.వన్డే, టీ20 జట్లు..భారత్‌తో జరిగే టీ20 సిరీస్‌కు ఇంగ్లాండ్ జట్టు: జోస్ బట్లర్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్ (వైస్ కెప్టెన్), బ్రైడాన్ కార్స్, బెన్ డకెట్, జేమీ ఓవర్టన్, జేమీ స్మిత్, లియామ్ లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, సాకిబ్ మహమూద్, ఫిల్ సాల్ట్, మార్క్ వుడ్.

భారత్‌తో జరిగే వన్డే సిరీస్‌కు ఇంగ్లాండ్ జట్టు ఈ క్రింది విధంగా ఉంది: జోస్ బట్లర్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్ (వైస్-కెప్టెన్), బ్రైడాన్ కార్స్, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, జామీ స్మిత్, లియామ్ లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, జో రూట్, సాకిబ్ మహమూద్, ఫిల్ సాల్ట్, మార్క్ వుడ్.

# స్టార్ల జోరు క్వార్టర్స్ రంజు



మెల్‌బోర్న్: స్టార్లంతా దూకుడు ప్రదర్శిస్తుండడంతో ఆస్ట్రేలియన్ ఓపెన్ క్వార్టర్‌ఫైనల్స్ రంజుగా సాగనున్నాయి. టైటిల్ ఫేవరెట్లు కార్లోస్ అల్కారజ్, నొవాక్ జొకోవిచ్ రౌండ్-8లో అమీతుమీ తేల్చుకొనేందుకు సిద్ధమవగా..తాజాగా డిఫెండింగ్ చాంపియన్ జానిక్ సిన్నర్‌తోపాటు మహిళల రెండో సీడ్ ఇగా స్వియటెక్ కూడా క్వార్టర్‌ఫైనల్లోకి అడుగుపెట్టారు. సోమవారం జరిగిన నాలుగో రౌండ్‌లో టాప్ సీడ్ సిన్నర్ (ఇటలీ) 6-3, 3-6, 6-3, 6-2తో 13వ సీడ్ రూన్ (డెన్మార్క్)పై విజయంతో క్వార్టర్స్‌కు చేరాడు. రౌండ్-8లో ఎనిమిదో సీడ్ అలెక్స్ డిమినార్ (ఆస్ట్రేలియా)తో సిన్నర్ తలపడతాడు. మరో ప్రీక్వార్టర్‌ఫైనల్లో డిమినార్ 6-0, 7-6 (5), 6-3తో అలెక్స్ మిచెల్సన్ (అమెరికా)ని ఓడించాడు. 21వ సీడ్ బెన్ షెల్టన్ (అమెరికా) 7-6 (3), 6-7 (7), 7-6 (2), 1-0తో ఆధిక్యంలో ఉన్న దశలో ప్రత్యర్థి గేల్ మోన్‌ఫిల్స్ (ఫ్రాన్స్) గాయంతో వైదొలిగాడు. ఇంకో రౌండ్-16 పోరులో లోరెంజో సొనేగో (ఇటలీ) 6-3, 6-2, 3-6, 6-1 అమెరికా టీనేజర్ లెర్నర్ టీన్ జోరుకు బ్రేక్ వేశాడు. 19 ఏళ్ల అన్‌సీడెడ్ టీన్..రెండో రౌండ్‌లో ఐదో సీడ్ డానిల్ మెద్వెదెవ్‌కు షాకిచ్చిన సంగతి తెలిసిందే. క్వార్టర్‌ఫైనల్లో షెల్టన్‌ను సొనేగో ఢీకొంటాడు.రిబకినాకు కీస్ ఝలక్ మహిళల సింగిల్స్‌లో ఆరో సీడ్ ఎలెనా రిబకినా (కజకిస్థాన్), తొమ్మిదో సీడ్ కసట్కినాకు చుక్కెదురైంది. 19వ సీడ్ మాడిసన్ కీస్ (అమెరికా) 6-3, 1-6, 6-3తో రిబకినాను తిరుగుముఖం పట్టించింది. క్వార్టర్‌ఫైనల్లో ఎలీనా స్విటోలినాతో కీస్ తలపడనుంది. మరో ప్రీక్వార్టర్‌ఫైనల్లో 28వ సీడ్ స్విటోలినా (ఉక్రెయిన్) 6-4, 6-1తో కుడెర్మెటోవా (రష్యా)పై నెగ్గింది. ఎనిమిదో సీడ్ ఎమ్మా నవారో (అమెరికా) 6-4, 5-7, 7-5తో తొమ్మిదో సీడ్ కసట్కినా (రష్యా)పై విజయం సాధించింది. రెండో సీడ్ స్వియటెక్ (పోలెండ్) జోరు కొనసాగిస్తూ 6-0, 6-1తో ఇవా లిస్ (జర్మనీ)పై వరుస సెట్లలో నెగ్గి క్వార్టర్‌ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. క్వార్టర్స్‌లో ఎమ్మా నవారోను స్వియటెక్ ఢీకొంటుంది.స్క్రూ లూజ్ సమస్యతో..మెల్‌బోర్న్‌లో ఎండలు అదరగొడుతున్నాయి. భానుడి భగభగలతో ఉక్కపోతగా ఉంది. సోమవారం 32 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. దాంతో గంటలకొద్దీ మ్యాచ్‌లు ఆడేందుకు ఆటగాళ్లు ఆపసోపాలు పడ్డారు. ఇక..రూన్‌తో మ్యాచ్ సందర్భంగా నెం.1 ర్యాంకర్ సిన్నర్ ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం చల్లటి టవల్‌తో పదేపదే ముఖం తుడుచుకుంటూ కనిపించాడు. అంతేకాదు మూడో సెట్‌లో 10 నిమిషాలు మెడికల్ టైమవుట్ కూడా తీసుకున్నాడు. ఇది చాలదన్నట్టు..నాలుగో సెట్‌లో జానిక్ కొట్టిన బంతి నెట్‌కు బలంగా తగిలింది. దాంతో నెట్‌ను కోర్టు నేలకు అనుసంధానం చేసే స్క్రూ వదులైంది. ఫలితంగా దానిని మళ్లీ బిగించేందుకు సిబ్బంది 20 నిమిషాలు శ్రమించాల్సి వచ్చింది.

# భారీ నష్టాల్లోకి దూకిన స్టాక్ మార్కెట్లు.. లబోదిబో అంటున్న మదుపర్లు..

ప్రపంచ మార్కెట్లలో మిశ్రమ ధోరణుల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం (జనవరి 21) భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కీలక బెంచ్‌మార్క్ సూచీలు మొత్తం నష్టాల్లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉదయం ఒకానొక సమయంలో సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా పడిపోయింది. నిఫ్టీ 23,200 దిగువకు చేరింది. గ్రీన్‌లో ప్రారంభమైనప్పటికీ, ఐటీ, ఫైనాన్షియల్ స్టాక్‌లలో క్షీణత కారణంగా స్టాక్ మార్కెట్ నష్టాల్లోకి జారుకుంది. దీంతో మదుపర్లు కొన్ని గంటల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు.

మార్కెట్లో భారీ అస్థిరతఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పొరుగు దేశాలపై అధిక వాణిజ్య సుంకాలను ప్రకటించిన తర్వాత మార్కెట్లో భారీ అస్థిరత ఏర్పడింది. ట్రంప్ అధికారం చేపట్టిన కొన్ని గంటల్లోనే పొరుగు దేశాలపై వాణిజ్య సుంకాలను విధించే ప్రణాళికలను ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనపై ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు స్పందిస్తున్నారు. సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన కొద్దిసేపటికే ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 1 నాటికి మెక్సికో,



కెనడాపై 25% సుంకాలను విధించాలని తన పరిపాలన పరిశీలిస్తోందన్నారు.టాప్ 5 స్టాక్స్ఈ క్రమంలో ట్రెంట్, లైఫ్ ఇన్సూరెన్స్, అదానీ పోర్ట్స్, బ్యాంక్ కంపెనీల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉండగా, అపోలో హాస్పిటల్, అల్ట్రాటెక్ సిమెంట్, కంన్స్యూమర్స్, టాప్ 5 లాభాల్లో ఉన్నాయి. ఫలితాల తర్వాత న్యూజెన్ సాఫ్ట్‌వేర్ 10% పడిపోయింది. 4 రోజుల్లో ఈ స్టాక్ 22% తగ్గింది. అద్భుతమైన ఫలితాల తర్వాత సన్‌టెక్ రియాల్టీ 11% పెరిగింది. ఈ క్రమంలో లాభం 537% పెరగడం విశేషం. మరోవైపు తర్వాత 2 రోజుల్లో జొమాటో 12% పడిపోయింది. విశ్లేషకులు ఆదాయాలను తగ్గించారు.వారీగా చూస్తేఇక రంగాల వారీగా చూస్తే నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ 1.23 శాతం క్షీణించి, టాప్ డ్రాగ్‌గా నిలిచింది. తరువాత రియాల్టీ ఇండెక్స్ (0.92 శాతం తగ్గింది), బ్యాంక్ (0.23 శాతం తగ్గింది), నిఫ్టీ బ్యాంక్ (0.05 శాతం తగ్గింది), ప్రైవేట్ బ్యాంక్ (0.04 శాతం తగ్గింది). దీనికి విరుద్ధంగా హెల్త్‌కేర్ ఇండెక్స్ 1.17 శాతం పెరిగి అత్యధికంగా లాభపడింది. తరువాత ఫార్మా, మీడియా, ఆటో, ఐటీ, మెటల్, ఆయిల్ సూచీలు ఉన్నాయి.ప్రపంచ మార్కెట్ల పరిస్థితి ఎలా ఉందంటే..ఆసియా మార్కెట్లలో జపాన్ నిక్కీ, చైనా షాంఘై కాంపోజిట్, హాంకాంగ్ హాంగ్ సెంగ్, దక్షిణ కొరియా కోస్పి లాభాల్లో ఉన్నాయి. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ దినోత్సవాన్ని జరుపుకోవడానికి సోమవారం మార్కెట్లు మూసివేయబడ్డాయి.

## ఖో-ఖో వరల్డ్‌కప్‌లో మనోడి మెరుపులు



**హైదరాబాద్ :** దేశానికి తొలి ఖో-ఖో వరల్డ్‌కపను అందించిన భారత పురుషుల జట్టులో తెలుగు తేజం పోతిరెడ్డి శివారెడ్డి అసామాన్య ప్రతిభ దాగి ఉంది. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన శివారెడ్డి ఈ టోర్నీ ప్రారంభం నుంచి ఫైనల్ వరకు జరిగిన మొత్తం ఏడు మ్యాచ్‌ల్లోనూ ఆల్‌రౌండర్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. తొలి మ్యాచ్‌లో నాలుగు పాయింట్లు సాధించిన శివారెడ్డి బెస్ట్ ఎటాకర్ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఆ తర్వాత కూడా ప్రతి మ్యాచ్‌లో నాలుగు పాయింట్లు తగ్గకుండా సాధించి జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. కఠినమైన ప్రత్యర్థులైన నేపాల్, శ్రీలంక, దక్షిణాఫ్రికా జట్ల పైనా శివారెడ్డి అద్భుత ప్రదర్శన కనబర్చడం భారత జట్టు విజయాలకు బాగా ఉపకరించింది. శివారెడ్డి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ జట్టు ఈనెల 28 నుంచి జరిగే జాతీయ క్రీడల్లో బరిలోకి దిగనుంది.రైల్లో కింద కూర్చొని..: చిన్న రైతు కుటుంబం నుంచి వచ్చిన శివారెడ్డి కెరీర్ ప్రారంభంలో అనేక ఇబ్బందులు పడ్డాడు. శివారెడ్డి ప్రతిభను గుర్తించిన కోచ్ సీతారాంరెడ్డి అద్దంకిలోని ఎస్ఆర్ఆర్ ఖో-ఖో అకాడమీలో అతడిని తీర్చిదిద్ది జాతీయ స్థాయి క్రీడాకారుడిగా తయారు చేశారు. కెరీర్ తొలినాళ్లలో శివారెడ్డి జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్ర తరఫున ఆడేందుకు రైలులో జనరల్ బోగీలో కింద కూర్చొని 35 గంటలకు పైగా ప్రయాణం చేసి వెళ్లేవాడు. ఖో-ఖో ఆడి ఏం సాధిస్తావంటూ హేళన చేసిన వారికి ఈ వరల్డ్‌కప్ విజయమే సమాధానమని శివారెడ్డి ఇప్పుడు గర్వంగా చెబుతున్నాడు.

## ముంబై రంజీ జట్టులో రోహిత్, జైస్వాల్



**ముంబై:** సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ దేశవాళీ క్రికెట్ ఆడబోతున్నాడు. రంజీ ట్రోఫీ కోసం ముంబై క్రికెట్ సంఘం (ఎంసీఏ) 17 మందితో కూడిన తమ జట్టును ప్రకటించింది. ఈనెల 23 నుంచి జమ్మూ కశ్మీర్‌తో తలపడే ఈ మ్యాచ్‌కు అజింక్యా రహానె నేతృత్వం వహించనున్నాడు. టీమ్‌లో రోహిత్, యశస్వీ జైస్వాల్‌కు చోటు కల్పించారు. 2015లో రోహిత్ చివరి రంజీ మ్యాచ్ ఆడాడు. అయితే ఇటీవలి ఆసీస్ పర్యటనలో భారత జట్టు సిరీస్ ఓటమితో బోర్డు కఠిన ఆంక్షలు విధించింది. అందుబాటులో ఉన్న టీమిండియా ఆటగాళ్లు కచ్చితంగా దేశవాళీ మ్యాచ్‌లు ఆడాల్సిందేనని తేల్చి చెప్పింది. ఇక, విరాట్ కోహ్లి కూడా రంజీల్లో ఆడేందుకు అంగీకరించినట్లు ఢిల్లీ జట్టు తెలిపింది. అయితే, ఈనెల 23న సౌరాష్ట్రతో జరిగే మ్యాచ్‌కు గాకుండా.. 30 నుంచి రైల్వేస్‌తో జరిగే పోరుకు అందుబాటులో ఉంటాడని ఢిల్లీ పేర్కొంది. తొలి మ్యాచ్ ఆ జట్టు చివరి మ్యాచ్‌గా ముంబై జట్టు శ్రేయాస్ అయ్యర్, శివమ్ దూబే, శార్దూల్ ఠాకూర్, తనుష్ కోటియన్‌లతో కలిపి అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది.

## నీరజ్ చోప్రా వివాహం.. అంత రహస్యంగా ఎలా?



**న్యూఢిల్లీ:** స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ఎంతో రహస్యంగా వివాహం చేసుకోవడం ఇప్పుడు అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. సోషల్ మీడియా యుగంలో ఓ మాదిరి సెలబ్రిటీలే తన వ్యక్తిగత విషయాలను బయటకు పొక్కకుండా దాచలేకపోతున్నారు. అలాంటిది కోట్లాది మంది అభిమానులున్న చోప్రా తన పెళ్లి విషయాన్ని ఇంత గుట్టుగా ఎలా ఉంచాడనేది అంతుబట్టడం లేదు. హరియాణాలో కాకుండా హిమాచల్ ప్రదేశ్‌లో హిమానితో చోప్రా వివాహం జరిగింది. పెళ్లి జరిగిన రెండు రోజుల తర్వాత అతడు సోషల్ మీడియాలో ఫొటోలను పోస్టు చేస్తే కానీ బయటి ప్రపంచానికి ఈ వార్త తెలియలేదు. అయితే, పెళ్లి గురించిన సమాచారాన్ని బయటకు తెలియకుండా చూడాలని నీరజ్ కోరినట్టు అతడి మేనమామ భీమ్ చోప్రా చెప్పాడు. 'కొన్ని నెలల ముందు నుంచే పెళ్లి అనుకుంటున్నా.. ఆ విషయాన్ని గుట్టుగా ఉంచాం. సుమారు రెండేళ్ల నుంచే హిమానితో చోప్రాకు పరిచయం ఉంది. అందరూ ఈ పెళ్లిని ప్రైవేటుగానే ఉంచాలని భావించార'ని భీమ్ చెప్పాడు. నీరజ్ వివాహం గురించి భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ)కు ముందుగానే సమాచారం ఉందని ఓ అధికారి తెలిపాడు. అతడి ఏకాంతానికి గౌరవం ఇచ్చినట్టు చెప్పాడు. ఈ నెల 16న హిమానితో చోప్రా వివాహం జరిగింది. సోనీపట్‌కు చెందిన హిమాని జాతీయస్థాయి టెన్నిస్ ప్లేయర్. ప్రస్తుతం ఆమె అమెరికాలో చదువుకొంటోంది.

## భారీగా పతనమైన జొమాటో, స్విగ్గీ సెన్సెక్స్ 1200 పాయింట్లు డౌన్..




వరుస నష్టాల నుంచి గత వారం కాస్త రికవరీ అయినట్టు కనిపించిన దేశీయ సూచీలు మంగళవారం భారీ నష్టాలను చవిచూశాయి. మూడో త్రైమాసిక ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం, విదేశీ మదుపర్లు అమ్మకాలు కొనసాగిస్తుండడం, అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు దేశీయ సూచీలను కుంగదీస్తున్నాయి. జొమాటో లాభాల్లో క్షీణత వల్ల సదరు సంస్థ షేర్లతో పాటు స్విగ్గీ కూడా భారీ నష్టాలను మూటగట్టుకుంది. అన్ని రంగాల్లోనూ అమ్మకాలు వెల్లువెత్తడంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి. సోమవారం ముగింపు (77, 073)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ఒక దశలో 1500 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్ 75, 838 వద్ద కనిష్టానికి చేరుకుంది. చివరకు 1235 పాయింట్ల నష్టంతో 75, 838 వద్ద రోజును ముగించింది. అన్ని రంగాలు నష్టాలను మూటగట్టుకున్నాయి. మరో వైపు నిఫ్టీ కూడా భారీగా పతనమైంది.

# రూ.173 లక్షల కోట్లు 2024లో ప్రపంచ బిలియనీర్లు పోగేసిన సంపద ఇది..

గత ఏడాది ప్రపంచ బిలియనీర్ల సంపద 2 లక్షల కోట్ల డాలర్ల (రూ.173 లక్షల కోట్లు) మేర పెరిగి మొత్తం 15 లక్షల కోట్ల డాలర్లకు (రూ.1,298 లక్షల కోట్లు) చేరుకుందని ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ అధ్యయన నివేదిక వెల్లడించిందిరూ.173 లక్షల కోట్లు 2024లో ప్రపంచ బిలియనీర్లు పోగేసిన సంపద ఇది.. రోజుకు సగటున రూ.49,305 కోట్ల చొప్పున పెరిగిన వెల్త్ రూ.1,298 లక్షల కోట్లకు పెరిగిన వారి మొత్తం ఆస్తులు 2023తో పోలిస్తే మూడింతల వేగంతో పెరిగిన నెట్‌వర్త్ గత ఏడాది నాటికి 2,769కి పెరిగిన ప్రపంచ బిలియనీర్లుడబ్ల్యూఈఎఫ్ వార్షిక సదస్సులో ఆక్స్‌ఫామ్ నివేదిక విడుదల దావోస్: గత ఏడాది ప్రపంచ బిలియనీర్ల సంపద 2 లక్షల కోట్ల డాలర్ల (రూ.173 లక్షల కోట్లు) మేర పెరిగి మొత్తం 15 లక్షల కోట్ల డాలర్లకు (రూ.1,298 లక్షల కోట్లు) చేరుకుందని ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ అధ్యయన నివేదిక వెల్లడించింది. 2023తో పోలిస్తే ప్రపంచ కుబేరుల ఆస్తి 2024లో మూడింతల వేగంతో వృద్ధి చెందిందని రిపోర్టు పేర్కొంది. 2024లో బిలియనీర్ల నెట్‌వర్త్ రోజుకు సగటున 570 కోట్ల డాలర్ల (రూ.49,305 కోట్లు) మేర పెరుగుతూ వచ్చిందని.. 2023లో ప్రపంచవ్యాప్తంగా 2,565 మంది బిలియనీర్లుండగా.. గత ఏడాదిలో వీరి సంఖ్య 2,769కు పెరిగిందని



నివేదిక తెలిపింది. క్రితం సంవత్సరంలో ప్రపంచ టాప్-10 కుబేరుల సంపద రోజుకు సగటున 10 కోట్ల డాలర్ల (రూ.865 కోట్లు) చొప్పున పెరుగుతూ వచ్చిందని..ఉన్నఫళంగా వారు ఆస్తిలో 99 శాతం కోల్పోయినా బిలియనీర్లుగానే కొనసాగుతారని రిపోర్టు పేర్కొంది. కనీసం 100 కోట్ల డాలర్ల (రూ.8650 కోట్లు) ఆస్తి కలిగిన వారిని బిలియనీరుగా పిలుస్తారు. స్విట్జర్లాండ్‌లోని దావోసలో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సు ప్రారంభ రోజున ఆక్స్‌ఫామ్ ఈ నివేదికను విడుదల చేసింది. కుబేరుల సంపదలో భారీగా వృద్ధి చెందుతూ వస్తోన్నప్పటికీ, 1990 నుంచి పేదల సంఖ్యలో తగ్గుదల మాత్రం నామమాత్రంగానే ఉందని రిపోర్టు పేర్కొంది.ఆక్స్‌ఫామ్ నివేదికలోని మరిన్ని ముఖ్యాంశాలు..గత సంవత్సరం ఆసియా బిలియనీర్ల ఆస్తి 29,900 కోట్ల డాలర్ల (రూ.25.86 లక్షల కోట్లు) మేర పెరిగింది. వచ్చే దశాబ్దకాలంలో కనీసం ఐదుగురు ట్రిలియనీర్లుగా (కనీసం లక్ష కోట్ల డాలర్ల సంపద కలిగిన వారు) అవతరించే అవకాశం ఉంది.2024లో కొత్తగా 204 మంది బిలియనీర్లుగా అవతరించారు. అంటే, వారానికి సుమారు నలుగురు చొప్పున కొత్తగా ఈ జాబితాలో చేరారు. గత ఏడాది ఆసియా నుంచి 41 మంది కొత్త బిలియనీర్లు పుట్టుకొచ్చారు.2023లో ఆర్థిక వ్యవస్థ ద్వారా ఉత్తర ప్రపంచంలోని ఒక శాతం సంపన్నులు దక్షిణ ప్రపంచం నుంచి గంటకు 3 కోట్ల డాలర్ల మేర ఆర్జించారు. వలస పాలన విధానం ఎప్పుడో ముగిసిందని చాలా మంది భావించారు. కానీ, దక్షిణ ప్రపంచ దేశాల నుంచి సంపద అధిక శాతం కుబేరులున్న అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి ఉత్తర ప్రపంచ దేశాలకు తరలిపోతున్నది.ప్రపంచ సంపదలో 69 శాతంతోపాటు బిలియనీర్ల సంపదలో 77 శాతం ఉత్తర ప్రపంచ దేశాల వద్దే కేంద్రీకృతమై ఉంది. అంతేకాదు, ప్రపంచ మొత్తం జనాభాలో ఉత్తర దేశాల వాటా 21 శాతమే. కానీ, ప్రపంచ బిలియనీర్లలో 68 శాతం ఈ ప్రాంతానికి చెందిన వారే.ప్రస్తుత బిలియనీర్లలోని 60 శాతం మందికి సంపద వారసత్వం లేదా గుత్తాధిపత్యం లేదా ఆశ్రిత సంబంధాల ద్వారా సమకూరిందే.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం : దిల్ రాజు భార్య తేజస్విని

ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, ఆఫీసుల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా దిల్ రాజు భార్య తేజస్వినిని అధికారులు బ్యాంక్‌కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తేజస్విని మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ ఉదయం నుంచి ఐటీ సోదాలు జరుగుతున్నాయన్నారు.



బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని చెప్పారు.దిల్ రాజు నివాసాలతోపాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాలతోపాటు పుష్ప 2 సినిమా నిర్మాత నవీన్ ఎర్నేని, మైత్రి మూవీస్ కార్యాలయాల్లో కూడా ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి.

# మహాకుంభమేళా స్పెషల్ అట్రాక్షన్.. తేనెకళ్ల సుందరికి బాలీవుడ్ బంపరాఫర్!

మహాకుంభమేళాలో ఒక యువతి సంచలనంగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆమె గురించే మాట్లాడు కుంటున్నారు.. సోషల్‌మీడియాలోనూ ఆమెపైనే చర్చలు.. అలా అని ఆమె ఏదో సెలబ్రెటీయో.. ధనవంతుల బిడ్డనో కాదు.. అందాల అప్సరస అంతకంటే కాదు.. చూడ్డానికి ఛామనఛాయ రంగులో ఉండే అత్యంత సాధారణ అమ్మాయి. పూసల దండలు అమ్ముకుని పొట్టబోసుకోవడమే ఆమె వృత్తి. అయినప్పటికీ ఆమె మహాకుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా మారింది. ఇందుకు కారణం కాటుక దిద్దిన అందమైన తేనే కాళ్లు.. అమాయకమైన చూపులు.. అవే ఇప్పుడు ఆమెను సోషల్‌మీడియా క్వీన్‌ను చేసింది.మహాకుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన ఆ అమ్మాయి పేరు మోనాలిసా భోస్లే. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన వీరి కుటుంబం తరాలుగా పూసల దండలు అమ్ముకుని జీవనం సాగిస్తోంది. తల్లిదండ్రులకు సాయంగా మోనాలిసా కూడా చిన్నతనం



నుంచే పూసల దండలు అమ్ముతున్నది. ఈ క్రమంలోనే మహాకుంభమేళా సందర్భంగా పూసల దండలు అమ్ముకోవడానికి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చింది. అక్కడే మోనాలిసా అమాయకపు మొహం, కాటుక దిద్దిన తేనె కాళ్లు చూసి కొంతమందికి ముచ్చటేసింది. దీంతో ఆమె ఫొటోలు, వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో ఆమె గురించి అందరికీ తెలిసింది. ఆ ఫొటోలు చూసిన వారు కూడా మోనాలిసా అందానికి ఫిదా అయ్యారు.మోనాలిసాతో సెల్ఫీలు దిగేందుకు, ఆమెను ఫొటోలు, వీడియోలు తీసేందుకు ఫొటోగ్రాఫర్లు, వ్లాగర్లు ఎగబడుతున్నారు. ఆమె అందాన్ని పొగిడేస్తూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలా మొత్తమ్మీద మోనాలిసా ఇప్పుడు సెన్సేషన్‌గా మారడంతో బాలీవుడ్ నుంచి కూడా ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. డైరెక్టర్ సనోజ్ మిశ్రా తన సినిమాలో మోనాలిసాకు ఛాన్స్ ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం.మోనాలిసా రూపం, ఆమె అమాయకత్వాన్ని చూసి ఫిదా అయ్యానని సనోజ్ మిశ్రా తెలిపారు. డైరీ ఆఫ్ మణిపూర్ చిత్రంలో ఆమెకు ఛాన్స్ ఇవ్వాలని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి ఫిర్యాదు చేసిన మాధవీలత

బీజేపీ నేత, సినీ నటి మాధవీలత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మధ్య నెలకొన్న వివాదం మరింత ముదురుతోంది. తనను ప్రాస్టిట్యూట్ అంటూ పరుష పదజాలంతో దూషించిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఇప్పటికే మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), తెలుగు ఫిలిం ఛాంబర్‌కు మాధవీలత ఇప్పటికే ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు.

జేసీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.జేసీ మాటలతో తాను, తన కుటుంబం ఎంతగానో ఇబ్బంది పడిందని ఈ సందర్భంగా మాధవీలత అన్నారు. క్షమాపణ చెప్పానంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. నాయకులు ఇలాంటి భాష మాట్లాడితే ఎలా అని నిలదీశారు.

అసలు వివాదమేంటి?అనంతపురం జిల్లా తాడిపత్రిలోని జేసీ పార్క్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. అయితే ఆ వేడుకలకు వెళ్లవద్దని.. అక్కడ మహిళలకు రక్షణ ఉండదని మాధవీలత ఒక వీడియో రిలీజ్ చేశారు. దీనిపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మాధవీలత ఒక సినిమా యాక్టర్ అని.. యాక్టర్స్ అంతా ప్రాస్టిట్యూట్స్‌నే అని పరుష పదజాలంతో విమర్శించారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. దీనిపై బీజేపీ నాయకులు మండిపడ్డారు.



దీంతో వెనక్కి తగ్గిన జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. తన వయసు 72 సంవత్సరాలు అని.. ఆవేశంలో అలా మాట్లాడానే తప్ప ఎవరినీ కించపరచాలనే ఉద్దేశంతో మాట్లాడలేదని వివరించారు. ఎవరి బతుకుదెరువు వారిదేనని అన్నారు. మాధవీలతపై తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని తెలిపారు. మాధవీలతను క్షమాపణలు కోరారు.జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పడంతో ఈ వివాదం ముగిసిపోతుందని అంతా అనుకున్నారు. కానీ మాధవీలత మాత్రం జేసీని క్షమించలేదు. ఆ విషయాన్ని ఎంతలా మరిచిపోదామన్న తన వల్ల కావడం లేదని అప్పట్లోనే ఒక వీడియోను కూడా రిలీజ్ చేశారు. ' చాలా ప్రయత్నం చేశా.. కానీ నేను మనిషినే.. నా ఆత్మ గౌరవం మీద జరిగిన దాడి.. నాకున్న బాధను వర్ణించే పదాలు లేవు. ప్రతిక్షణం వేదనతో నిండి ఉంది. కోపం, నిరాశ, ఆవేదన, దుఃఖం.. అన్నీ ఒకేసారి నన్ను కుదిపేస్తున్నాయి.' అని మాధవీలత అన్నారు. ఎన్నోసార్లు ఎందరో తన ఆత్మవిశ్వాసాన్ని చిదిమివేయాలని ప్రయత్నం చేశారని.. పదే పదే ఇవే మాటలన్నారని చేశారు.

# పేరు మార్చుకొని ఉద్యోగాన్ని వెతుక్కుంటూ.. సైఫ్ అలీఖాన్ దాడి ఘటన నిందితుడి గురించి వెలుగులోకి సంచలన విషయాలు

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ దాడి కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారని తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ శనివారం అర్థరాత్రి 2.50గంటలకు థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేసి విచారిస్తున్నారు. విచారణలో భాగంగా క్రైమ్‌సీన్ రీక్రియేషన్ కోసం నిందితుడిని సైఫ్ ఇంటి వద్దకు తీసుకెళ్లారు. నిందితుడి వేలిముద్రలను కూడా తీసుకున్నారు.భారత్‌లోకి అక్రమంగా..కాగా విచారణకు సంబంధించి ఓ పోలీస్ అధికారి కీలక విషయాలను వెల్లడించారు. ఏడు నెలల క్రితమే మేఘాలయాలోని డౌకీనదిగుండా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించాడు. ఆ తర్వాత విజయ్ దాస్‌గా పేరు మార్చుకున్న నిందితుడు పశ్చిమ బెంగాల్‌లో వారం పాటు ఉన్నాడు. ఉద్యోగాన్ని వెతుక్కుంటూ ముంబైకి వచ్చాడు. అయితే ముంబైకి వచ్చే కొన్ని వారాల ముందు ఓ స్థానిక వ్యక్తి ఆధార్ కార్డు మీద సిమ్ తీసుకున్నాడు. ఈ సిమ్ కార్డు పశ్చిమబెంగాల్‌కు చెందిన వ్యక్తి పేరుమీద రిజిస్టర్ అయి ఉంది. నిందితుడు కూడా భారత్‌లో ఉంటున్నట్టు ఆధార్ తీసుకునేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడని చెప్పుకొచ్చారు.నిందితుడు ఈనెల 16న సైఫ్ అలీఖాన్ ఇంటికి చోరీకి వెళ్లి అతడిపై కత్తితో దాడి



చేసిన సంగతి తెలిసిందే. సైఫ్ అలీఖాన్‌ను దుండగుడు ఆరుసార్లు కత్తితో పొడిచాడు. గురువారం తెల్లవారుజామున 2:30 ప్రాంతంలో ఈ ఘటన జరుగగా.. కుటుంబ సభ్యులు వెంటనే సైఫ్‌ను ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చేర్పించారు. ఆరు రోజుల చికిత్స అనంతరం సైఫ్ అలీఖాన్ ఇవాళ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. వారం పాటు పూర్తి బెడ్ రెస్ట్ తీసుకోవాలని సైఫ్‌కు డాక్టర్లు సూచించారు. అదేవిధంగా ఇన్ఫెక్షన్ అవ్వకుండా ఉండేందుకు ఎక్కువమంది ఆయన వద్దకు రాకుండా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు.

# ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో నాగచైతన్య



టాలీవుడ్ యాక్టర్ నాగచైతన్య ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో సందడి చేశాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవడానికి ఆర్టీవో కార్యాలయానికివచ్చాడు. నాగచైతన్య రెన్యూవల్ కోసం ఆర్టీఏ జాయింట్ కమిషనర్ రమేశ్‌ను కలిశాడు. ఈ మేరకు రవాణా శాఖ అధికారులు నాగచైతన్యను డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు తెలుసుకుని రెన్యూవల్ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ సందర్భంగా చైతూను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆర్టీవో కార్యాలయానికి తరలివచ్చారు. నాగచైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాలో నటిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో23 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేసేందుకు రెడీ అవుతున్నారు.

# మద్యం మత్తులో జైలర్ విలన్ వినాయకన్ వీరంగం.. ఇంతకీ ఏం చేశాడంటే..?

రజినీకాంత్ నటించిన జైలర్ సినిమాలో విలన్‌గా నటించిన ఇండియావైడ్‌గా సూపర్ పాపులారిటీ తెచ్చుకున్నాడు మలయాళ నటుడు వినాయకన్ ఈ క్రేజీ యాక్టర్ దురుసు ప్రవర్తనతో వార్తల్లో నిలిచాడు. మద్యం మత్తులో పొరుగింటి వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. మద్యం మత్తులో ఊగిపోతున్న వినాయకన్ తన ఇంటి బాల్కనీపై లుంగీ కట్టుకుంటూ.. అరుస్తూ పొరుగింటి వారిని అసభ్యంగా దూషించాడు.ఈ వీడియో నెట్టింట వైరల్ అవగా..



వినాయకన్ ప్రవర్తన పట్ల నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెటిజన్ల రియాక్షన్ నేపథ్యంలో వినాయకన్ ఫేస్‌బుక్‌లో క్షమాపణ కోరుతూ సందేశాన్ని పోస్ట్ చేశాడు. ఒక సినిమా నటుడిగా.. ఒక వ్యక్తిగా కూడా చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొన్ని సార్లు సమస్యలను ఎదుర్కోలేను. నా నుంచి వచ్చిన ప్రతికూల చర్యలన్నింటికి బాధ్యత వహిస్తూ.. సాధారణ ప్రజలను నేను క్షమాపణలు కోరుతున్నా.

# విజయ్ దేవరకొండ వీడీ12 టీజర్ రెడీ.. రిలీజ్ టైం కూడా వచ్చేసింది



ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ12 మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని ఇప్పటికే వార్తలు రాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ప్రస్తుతం ఈ సినిమా టీజర్ ఎప్పుడనే వార్త బయటకు వచ్చింది.ఈ మూవీ టీజర్ రెడీ అయింది. ఫిబ్రవరి 7న టీజర్ విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నారు. టీజర్‌లో విడుదల తేదీ చెప్పబోతున్నారంటూ.. మే 30 డేట్‌ను మరోసారి గుర్తు చేసింది పీఆర్ టీం. ఇంకేంటి మరి త్వరలోనే వీడీ12 టీజర్ రాబోతుందన్నమాట. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.వీడీ 12లో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. ఇందులో విజయ్ దేవరకొండ పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం. విజయ్ దేవరకొండ ఈ ప్రాజెక్టుతోపాటు చేస్తున్నాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861